VISALAANDHRA Phone No. 75301

ఉదయం *** Regd. No. H/VJ47

విశాలాంధ్ర

705/72

సంపుటి 27 సంచిక 87 | విజయవాడ 29—7—1977 శుక్రవారం | 6 పేజీలు 30 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	మామూలుద్వారా	రిజిస్టర్‌ద్వారా
నెల చందా	9-20	9-80
మూడు నెలలు	27-60	29-20
ఆరు నెలలు	55-20	59-80
సంవత్సరం	110-40	117-60

ఈ రేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రిక పంపబడును.

ఉచితంగా అందమైన పుస్తకం !!!

భగవత్స్వరూపుడైన ఏసుక్రీస్తు జీవిత చరిత్ర అయన బోధలు తెలిపే అందమైన పుస్తకం మీరు ఉచితంగా పొందదలచుకుంటే, మీ చిరునామా మాకు ఈరోజే తెల్పండి పోస్టు ఖర్చులుకూడ మేమే భరించి మీకో అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాము ఈరోజే వ్రాయండి

ఫార్ కార్నర్స్,
పోస్టుబాక్స్ నెం 315 విజయవాడ-2.
FAR CORNERS.

ఆర్.టి.సి. కార్మికుల సమస్యలపై రవాణామంత్రికి మెమొరాండం

ఎంప్లాయీస్ యూనియన్ ప్రతినిధివర్గంచే

హైదరాబాద్, జులై 28

ఎ. పి. యస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్‌కు చెందిన ప్రతినిధివర్గం ఈరోజు రవాణాశాఖామంత్రి శ్రీ చేరోలు హనుమయ్యను కలుసుకుని కీలకమయిన ప్రజారవాణా పరిశ్రమలో సామరస్య పూర్వకమయిన సంబంధాలు నెలకొనేందుకు సిబ్బందిగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి చేసింది.

రాష్ట్రవ్యాప్తంగా మూడురోజులపాటు అర్. టి. సి. ఉద్యోగులు నిరాహార దీక్షలు చేస్తున్నారని, ఈరోజు యీ ప్రతినిధివర్గం పెద్ద ప్రదర్శనగా మంత్రి నివాసం వద్దకు వెళ్ళింది.

మంత్రిని కలుసుకుని మెమొరాండం సమర్పించారు తమ మెమొరాండంలో తెలిపిన సమస్యలను. మరికొన్ని అనరక్ష్యతంగా వున్న సమస్యలను వెంటనే పరిష్కరించవలసి వస్తుందని సమ్మెలకోసమో క్రమశిక్షణా యుతంగా పెద్దయెత్తున కార్యక్రమాలను పూనుకునేందుకు కార్మికులు సిద్ధపడుతున్నారని తెలిపారు.

సమస్యలను పరిష్కరించడంలో మేనేజ్‌మెంటు చెప్పిన లక్షణాలను కూడా "వక్రంధ యూనియన్ విధానం" మేనేజ్‌మెంటు అనుసరించడం వలన ఎప్పుడిస్తారు అనుచితపరిణామాలు ఈ పరిస్థితికి దారి తీస్తాయని ఆ మెమొరాండంలో పేర్కొనబడింది

నిర్లక్ష్యాలు త్వరితంగా చేసి కార్మికుల తగ్గించాలని అందులో కోరారు.

ఒకవైపు సుస్థిరపరిచిన మా యూనియన్‌లో చర్చలు కొనసాగిస్తూనే, మరొకవైపు ఇప్పటికే కర్మాలలో వున్న కొన్ని సమస్యల పరిష్కారానికి పోటీ యూనియన్ చర్చలు జరపడం యూనియన్‌ల మధ్య పోటీని ప్రోత్సహించేలా వుంది ఇటువంటి ఆందోళన చేసేందుకు పోటీ యూనియన్‌కు అవకాశం కల్పించడం, దాని పత్రికలకు లొంగిపోవడం బద్ధిలంగా పారిశ్రామిక సంబంధాలకు విఘాతం కలిగించేదిగా వుందని యూనియన్ వ్యక్తం చేసింది.

అన్ని డిపోలనుండి వచ్చిన ప్రతినిధులు ప్రదర్శనలో పాల్గొన్నారు.

ప్రధాన ఉపాధ్యక్షులు శ్రీ యం. సి. ఎస్. కవర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. వి. రంగనాథులు ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు.

మంత్రి సమాధానం

మంత్రి శ్రీ హనుమయ్య మెమొరాండంలోని విషయాలపై సావధానంగా, సవివరంగా, సౌహార్దపూర్వకంగా చర్చించారు. ఇందులోని చాలా సమస్యలు పరిష్కరించడానికి తగిన అన్ని చర్యలు తీసుకుంటానని, వాటిలో గ్రాట్యుటీ, ఇన్సెంటివ్, జనరల్ మేనేజరుకు, యూనియన్ ప్రతినిధులకు సమావేశపరచి సమస్యల పరిష్కారానికి పూర్తిగా ప్రయత్నిస్తానని హామీ యిచ్చినట్లు ప్రతినిధి వర్గం వెల్లడించింది.

మంత్రి తన నివాస అవరణలో చేరిన ప్రదర్శకులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతినిధివర్గం చెప్పిన సమస్యలన్నీ అర్థం చేసుకున్నానని వాటి పరిష్కారానికి ఒక వారం రోజులలో తీవ్ర కృషి చేస్తానని చెప్పారు

వర్షంలో తడిసి, దూరం నడిచి వచ్చిన వారిని సడిపినందుకు అభినందించారు. తన పూర్తి సానుభూతి వుందన్నారు. కార్పొరేషన్ అవార్డులో అత్యధిక భాగం కార్మికుల యిళ్ళందుకు తీర్చడానికి వినియోగపడాలని తన ఉద్దేశ్యమన్నారు.

మంత్రి సమక్షంలో ప్రదర్శకుల నుద్దేశించి శ్రీ కవర్తి మాట్లాడుతూ ఆందోళన ప్రదర్శన దశవల్ల పరిణామాలు చేజారకుండా మిగతా పోరాట దశలు చేపట్టడానికి నిర్ధారంగా వుండాలన్నారు. మంత్రి చెప్పినట్లు ఆయన కృషి సత్ఫలితాలను యిస్తుందని ఆశిద్దాం అని చెప్పారు.



నూతన రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డిని ఈ నెల 26 న త్రివిధ దళాధిపతులు సందర్శించి అభినందించినప్పటి చిత్రం : (ఎడమ నుండి) అడ్మిరల్ జాక్ కుర్సెట్జీ, (నౌకా దళాధిపతి), జనరల్ టి యన్. రైనా (సైన్యాధ్యక్షుడు). శ్రీ సంజీవరెడ్డి, ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్ మూల్గోవ్‌కర్ [విమాన దళాధిపతి].

ఆర్థికబిల్లుకు రాజ్యసభచే ప్రధానమైన సవరణలు

న్యూఢిల్లీ, జులై 28

కాంగ్రెస్ మెజారిటీగల రాజ్యసభ, పార్లమెంటు దర్శకులు వ్యవస్థితమంగా లోక్‌సభ ఆమోదించిన 1977.78 సంవత్సరపు ఆర్థిక బిల్లులోని పన్నుల వ్యతిపాదనలకు అరు ప్రధానమయిన సవరణలు చేసి లోక్‌సభకు పంపింది.

ఆర్థిక బిల్లును రాజ్యసభలో క్లాజువారీ పరిశీలనకు తీసుకొన్నప్పుడు కాంగ్రెసు సభ్యులు తొలుత నోటీసు యిచ్చిన వ్యవకరం సవరణలకు వత్తిడి చేశారు. ఈ ఆరు సవరణలకు ఓటింగుకు పెట్టగా సభ తగిన మెజారిటీతో ఆమోదించింది. సభలో కాంగ్రెసుకు 151 సీట్లు అధికార జనతా పార్టీకి 41 సీట్లు కమ్యూనిస్టుపార్టీ 11 సీట్లు, అలిండియా అన్నా డి ఎం కె కు 10 సీట్లు వున్నాయి

సవరణలతో బిల్లును సభ ఆమోదించగానే కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్ గుప్తా లేచి ఇది సభకు మహత్తర దినమని, కీలకమైన సమస్యపై ప్రభుత్వం ఓడిపోయిందని ఇది ప్రభుత్వానికి నైతిక పరాజయమని అన్నారు.

ఈ సవరణలను లోక్‌సభ ఆమోదించిన తరువాతనే సవరణలుగా పరిగణిస్తాయని లేదనో అని విపారనలుగానే వుంటాయని ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ అన్నారు.

గతంలో రాజ్యసభ రెండు సందర్భాల్లో ఆర్థిక బిల్లును సవరించింది. ఇందులో ప్రధానమైన ఒక దానిని లోక్‌సభ ఆమోదించింది.

109 వ రాజ్యాంగ నిబంధన ప్రకారం ఆర్థిక బిల్లును రాజ్యసభలో మొదట ప్రవేశపెట్టరు. లోక్‌సభ ఆమోదించిన తర్వాత రాజ్యసభ ఆమోదానికి పంపుతారు తనకు అందిన 14 రోజులలోగా రాజ్యసభ బిల్లును పరిశీలించి లోక్‌సభకు పంపుతుంది. ఈ సవరణలను మొత్తంగానూ, కొన్నిటినిగానీ లోక్‌సభ ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు.

రాజ్యసభ సవరణలలో దేనికైనా లోక్‌సభ ఆమోదించినా, ఆమోదించకపోయినా దీనిని రెండు సభలు ఆమోదించినట్లు అవుతుంది. రాజ్యసభ ఈ బిల్లును 14 రోజులలోగా తిప్పిపంపకపోయినాకూడా రెండు సభలు దీనిని ఆమోదించినట్టు పరిగణిస్తారు.

ఈ సవరణలన్నిటిని కాంగ్రెసు సభ్యులు శ్రీయం. ఆనందం ప్రతిపాదించారు బిల్లులోని క్లాజులు 3 13, 20 21 లను లోక్‌సభ చేసిన సవరణలకు బదులుగా 102 41, 106 43 107 38 105 43 ఓట్లు వచ్చాయి. క్లాజు 15 మరియు మూడవ షెడ్యూలును సవరించాలనే తీర్మానానికి వరుసగా 110 39 116.32 ఓట్లు వచ్చాయి. 15 వ క్లాజు మరియు మూడవ షెడ్యూలును సవరించాలని కాంగ్రెసు ప్రతిపాదించిన తీర్మానాన్ని కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టుపార్టీలు బలపరిచాయి.

అందరికీ బేషరతుగా యు జి. సి. స్కేళ్లు

విద్యామంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 28

యూనివర్శిటీలు, అనుబంధ కళాశాలల్లోని లెక్చరర్లకు రీడర్లకు మొత్తం అందరికీ యు జి. సి. నిపారనుల మేరకు ఎలాంటి షరతులు లేకుండా స్కేళ్ళు వర్తింప జేయాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు విద్యామంత్రి శ్రీ మర్రి చెంగల కృష్ణారావు నేడు శాసన మండలిలో చెప్పారు.

ఈ విషయమై ప్రభుత్వం నియమించిన త్రిసభ్య సంఘం సూచించిన అర్హతల నరతులు, కొత్తగా నియమించబడేవారికి వర్తిస్తాయని, ఈ దృష్ట్యా, ప్రైవేటుకళాశాలల్లో స్కేలింగ్‌కుకూడా వర్తింప చేయకున్నామని మంత్రి చెప్పగా సభ్యులంతా హర్షధ్వానాలు చేశారు.

ప్రిన్సిపాల్స్ అందరికీ దు. 1200మంది 1900 స్కేలు ఇస్తామని, అడ్మినిస్ట్రేషనుకు సహాయకులున్న కళాశాలలో ప్రిన్సిపాల్స్ బోధన సమయాన్ని వారానికి 12 మంది 8 గంటలకు, అలా లేనిచోట్ల 6 గంటలకు తగ్గిస్తున్నామనికూడా చెప్పారు.

డిగ్రీ కాలేజీలలోని జూనియర్ లెక్చరర్లు, డిమాన్‌స్ట్రేటర్‌లకు 700.1600 స్కేలు విషయమై అసిస్టెంట్ లెక్చరర్లకు 3సంవత్సరాల అనుభవం, డిమాన్‌స్ట్రేటర్‌లకు 5 సంవత్సరాల అనుభవంవుంటే స్కేళ్లు అమలు జరుపుతున్నామని చెప్పారు.

మంత్రి ప్రకటనకు ఉపాధ్యాయ ప్రతినిధులు, జనతాపార్టీ తరపున శ్రీ యడ్లపాటి నారాయణ కమ్యూనిస్టుపార్టీ తరపున శ్రీ పై. వి. కృష్ణారావు, పి.డి.యఫ్. తరపున శ్రీ వి. వి. రామచారి, వలంపురు కాంగ్రెసు కాంగ్రెసు సభ్యులు హర్షించి, అభినందనలు తెలిపారు. (ఎ.పి.)

పశ్చిమ బెంగాల్‌లో 2½ లక్షల జౌళి కార్మికుల నిరసన సమ్మె : ట్రేడ్ యూనియన్‌ల ఐక్యకార్యాచరణ

కలకత్తా జులై 28

మూసివేయబడిన మిల్లులను తెరవాలని, రిట్రెంచ్ చేసిన కార్మికులను తిరిగి నియమించాలని డిమాండు చేస్తూ పశ్చిమబెంగాల్‌లో 62 జనపనార మిల్లులకు చెందిన 2 లక్షల 50 వేల మంది కార్మికులు నేడు ఒకరోజు సమ్మెను జయప్రదంగా నిర్వహించాయి

సి. ఐ. టి యు కు అనుబంధించబడిన బెంగాల్ చట్కల్ మజ్దూర్ యూనియన్‌తో సహా ఐదు జాతీయ కేంద్ర ట్రేడ్ యూనియన్ సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపును ఎ. ఐ. టి. యు సి. ఇ ఎన్. టి. యు సి అనుబంధ యూనియన్లు బలపరిచాయి.

సమ్మె సంపూర్ణంగా జయప్రదమైందని చట్కల్ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కమలి సర్కార్ చెప్పారు.

12 మిల్లులు లాకౌట్ క్రింద గానీ, మూసివేతగానీ వున్నాయని, మరో 8 ఈ రోజు వారాంతపు రెండు రోజులు వున్నాయని చెప్పారు. ఈ మిల్లులో కార్మికులు కూడా సమ్మెకు పిలుపులో పాల్గొన్నట్లేనని ఆయన చెప్పారు.

జూట్ మిల్లు ప్రాంతాల్లో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయపరిణామం జరిగినట్లు ఇంతవరకు సమాచారమేదీలేదని తెలిపారు.

కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మోహన్ ధారియా అధ్యక్షతన త్రైపాక్షిక సమావేశం అనంతరం కూడా అనేక మిల్లులు 20 వేల మంది కార్మికులను ఉపాధినుండి తయలకు నెడుతూ 'బి' షిఫ్టులను మూసివేశాయని, పెద్ద సంఖ్యలో మగ్గాలను బంద్ చేశాయని ట్రేడ్ యూనియన్‌ల నాయకులు చెప్పారు.

ఇండియన్ జూట్ మిల్స్ అసోసియేషన్ అనుసరిస్తున్న భారీ సంఖ్యలో రిట్రెంచ్‌మెంటు విధానానికి నిరసనగా తమ సమ్మె జరిగిందన్నారు

జూట్, జౌళి, చక్కెర పరిశ్రమల జాతీయంకై మాజీ మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 28

దేశంలోని మొత్తం జూట్, జౌళి, చక్కెర పరిశ్రమలను జాతీయంచేసే విషయాన్ని తీవ్రంగా పరిశీలించాలని ప్రభుత్వానికి మాజీ మంత్రి శ్రీ ప్రణబ్ కుమార్ ముఖర్జీ రాజ్యసభలో విజ్ఞప్తి చేశారు

ఫైనాన్స్ బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ యికముందు పరిశ్రమలను జాతీయం చేయడం జరిగితే పరిశ్రమల జాతీయం చేయడం జరిగితే పరిశ్రమల మంత్రి యిచ్చిన ప్రకటనను శ్రీ ప్రణబ్ ముఖర్జీ విమర్శించారు

దేశంలోని పరిశ్రమలలో సక్రమంగా వ్యవహరించని మేనేజ్‌మెంట్లే దివాలాతీసి అని ఆరోపించారు. అసమర్థత మేనేజ్‌మెంట్ అని ఆరోపించారు.

పోలీసు బాధలకు హరిజన యువకుని ఆత్మహనన

బొంబాయి, జులై 28

పోలీసుల బాధలు తట్టుకోలేక ఒక హరిజన యువకుడు ఆత్మ హననం చేసుకున్న పటన నిన్న మహారాష్ట్ర శాసనసభలో ప్రస్తావన కొచ్చింది.

బొరంగాబాదుజిల్లా భరిదా పూర్ గ్రామానికి చెందిన 25 సంవత్సరాల హరిజన యువకుడు జులై 15 వ తేదీన ఆత్మ హననం చేసుకుని చనిపోయాడని శాసనసభలో జనతా సభ్యుడు శ్రీ వి. వి. కాంబడే తెలుపుతూ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించారు.

పోలీసు పటేల్‌కు, పోలీసు కానిస్టేబుల్‌కు నమస్కారం చేయలేదనే కారణంపై యీ హరిజన యువకుడిని బాదించటం జరిగింది. ఈ బాధలను తట్టుకోలేక జులై 15 న కిరోసిన్ పోసుకుని ఆత్మ హననం చేసుకున్నాడు. పోలీసులను తట్టుకుని గ్రామంలో వుండటమే కష్టమైపోయినందున యీవిధంగా ఆత్మ హననం చేసుకుంటున్నానని హరిజన యువకుడు మృతికి ముందు తెలిపారని శ్రీ కాంబడే అన్నారు. వాయిదా తీర్మానానికి అనుమతి నిరాకరిస్తున్న ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని స్పీకర్ ఆదేశించారు.

ప్రోటాన్ కన్నా 10 రెట్లు బరువైన కొత్త పార్టికల్

న్యూఢిల్లీ, జులై 28

ప్రోటాన్ కన్నా 10రెట్లు బరువైన కొత్త పార్టికల్ (కణం)ను అమెరికా అణ్వాయుధశాస్త్రవేత్తలు కనిపెట్టారు.

బుధవారమిక్కడ ఇటీవల జరిగినఉన్నత శక్తి భౌతికశాస్త్ర మహాసభలో ఈ విషయము వెల్లడించబడింది.

అతిచేగంగా ప్రోటాన్‌ను ఢీకొట్టిన తర్వాత ఈ పార్టికల్ కనుగొనబడిందని కొలంబియా విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ లియోన్ లెడర్‌మాన్ చెప్పారు.

చికాగోలోని ఫెర్మి నేషనల్ యాక్సిలరేటర్ లేబరేటరీలో ఈ ప్రయోగం చేయబడింది.

భూసంస్కరణల నుండి తప్పించుకోడానికి శ్రీ మృత్యుంజయరావు మోసపుచర్యలు

—రాజీ ధోరణి అవలంబించబోమని ముఖ్యమంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జులై 28

తణుకు నివాసి శ్రీ విడదవోలు మృత్యుంజయరావు భూగరిష్ట పరిమితి చట్టం నుండి భూములను తప్పించడానికి మోసపు తప్పుడు పూనుకున్నట్టు వచ్చిన ఆరోపణల విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ పైనరిని తీసుకోదని నేడిక్కడ శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

ఇందుకు సంబంధించి కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పంకా సత్యనారాయణ, శ్రీ శ్రీకృష్ణ, శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన సప్లిమెంటరీ ప్రశ్నకు సమాధానం పూర్తిగా లేదని అంతకుముందు రెవిన్యూమంత్రి శ్రీ నరసారెడ్డి తెలుపుతూ ప్రశ్నను వాయిదా వేయాలిందిగా స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు.

ప్రశ్నను వాయిదా వేయడానికి సభ్యులు అభ్యంతరం వెల్లడిస్తూ, పూర్తి సమాధానం ఎందుకు తెప్పించలేక పోయారో మంత్రి వివరించాలని కోరారు.

సభ్యులు వేసిన ప్రశ్నలు ఈ క్రింది విధంగా వున్నాయి.

తణుకు నివాసి శ్రీ విడదవోలు మృత్యుంజయరావు, పిల్లల విషయంలో జనవరిలోనే కుటుంబ, జన్మ స్థలంలకు సంబంధించిన జనవరి రిజిస్టర్ దిద్దుబాటు చేయండినట్లు 1977 జూన్ 10 వ తేదీ తణుకులో మూసంస్కరణల ట్రిబ్యునల్ ప్రొసీడింగ్స్‌లో పేర్కొనబడిన విషయం వాస్తవమేనా ?

అయినట్లయితే భూగరిష్ట పరిమితి చట్టపు నిర్దేశాలనుండి మోసంతో తప్పించుకోను ఉంచ వందన చేసిన దిద్దుబాటులేవి ?

"మూడవ జననపు ఎంట్రీకి సంబంధించిన కుటుంబ, గ్రామనామంవంటివేవో స్పష్టంగా వున్నాయి. అది విజమైనదికాదు" అని ట్రిబ్యునల్ అభిప్రాయపడిందా ?

సభ్యుల అభ్యంతరాలకు మంత్రి శ్రీ నరసారెడ్డి సమాధానంగా, సంబంధించిన కేసును ప్రభుత్వం అప్పీలేట్ ట్రిబ్యునల్‌కు అప్పగించినందున పైన్లు అక్కడే వున్నాయని చెప్పారు.

శ్రీ శ్రీరాములు : పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడైనందున కేసు రికార్డులు కాలుమాయచేసే ప్రమాదం వుంది.

పంకా సత్యనారాయణ : వీరు కమ్మవారైతే పిల్లలు కొందరు "మాదిగకమ్మ"గా రికార్డులు రూపొందాయండీ.

ముఖ్య మంత్రి : రికార్డులను మార్పు చేస్తే ఎంత గొప్పవాడైనా ప్రభుత్వం తప్పక తీసుకుంటుంది.

శ్రీకృష్ణ : 114 ఎకరాలకుసంబంధించిన కేసు ఇది. 9 రకాలుగా తప్పించుకోవడానికి తప్పుడు పనులు చేశారు. ట్రిబ్యునల్ తీర్పు కాపీ ముందు పెట్టకుంటే అన్ని వివరాలు తెలిసిపోతాయి.

ముఖ్య మంత్రి : ఈ కేసు విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీ ధోరణి తీసుకోదని మీకు స్పీకరు ద్వారా హామీ యిస్తున్నాను.

శ్రీకృష్ణ : ఇరవు (మృత్యుంజయరావు) ఇంకొక వార్డికి పోతాడని భయపడకుడా ?

ముఖ్య మంత్రి : ఇలాంటి వాటిపోతే పీడపోతుంది. మాకవసరంలేదు.

యం. నాగిరెడ్డి : రాష్ట్రంలో పెద్ద వ్యాపారస్థుడు ముళ్ళపూడి హరికృష్ణుడి ప్రసాద్ దానమిచ్చి తయారు. ప్రభుత్వం కేసు విషయంలో సంకోచించవద్దు.

శ్రీనివాసులురెడ్డి : [పాయింట్ ఆఫ్ ఆర్డర్] పూర్తి సమాధానం లేనందున వాయిదా వేస్తున్న యీ ప్రశ్నపై చర్చను సాధ్యపరచాడు. పైగా సభలో లేని ఒక వ్యక్తి పేరును ప్రస్తావించడం సమంజసమయిన పనికాదు. స్పీకర్‌గారు దయచేసి ఈ సంభాషణను రికార్డులనుండి తొలగించండి.

వెంటనే కమ్యూనిస్టు సభ్యులు పలువురు మూకుమ్మడిగా లేచి అభ్యంతరాన్ని తెలిపారు.

స్పీకర్: ఈ విషయాన్ని మంత్రిగారు చెప్పారు. ఇందులో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేదని రూలింగ్ యిచ్చారు.

శాసనసభ నిరవధిక వాయిదా

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జులై 28

జూన్ 17 వ తేదీ నుండి నేటివరకు జరిగిన శాసనసభ బడ్జెట్ సమావేశాలు సభ అనుమతితో నిరవధికంగా వాయిదా పడినట్లు స్పీకర్ శ్రీ దళవాయి చెన్నారెడ్డి నేటి మధ్యాహ్నం ప్రకటించారు.

31 రోజులు జరిగిన యీ సమావేశాలలో 9 బిల్లులు ఆమోదింపబడ్డాయి.

వార్షిక బడ్జెట్‌లో వివిధ శాఖలకు కేటాయించిన పద్దులను ఆమోదించింది. ఈరోజు అప్రోప్రియేషన్ బిల్లును కూడా ఆమోదించిన అనంతరం 1976 ఆంధ్రప్రదేశ్ పంటల చీడలు, వ్యాధుల (సవరణ) బిల్లును ఆమోదించిన వెంటనే స్పీకర్ పై ప్రకటన చేశారు.

వివిధపార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

కాంగ్రెస్ 232. జనతాపార్టీ 33. కమ్యూనిస్టుపార్టీ - 8. ముస్లిం. ఇత్తేహాద్. ఉర్.ముస్లిమిన్-1. మార్క్సిస్టుపార్టీ-1 భారత రివల్యూషనరీ పార్టీ-1 ఇండిపెండెంట్లు 3, ఖాళీలు.9, మొత్తం - 288.

శాసనమండలి నిరవధిక వాయిదా

అప్రోప్రియేషన్ బిల్లును, వ్యవసాయకార్మికులు, చీడలు సవరణ బిల్లును నేటిసాయంత్రం ఆమోదించిన అనంతరం శాసనమండలి నిరవధికంగా వాయిదా పడినట్లు అధ్యక్షులు శ్రీ వివర్తి ప్రకటించారు.

చాస్నాలా గనిలో అనకట్ట

ధన్‌బాద్, జులై 28

1975 డిసెంబర్ 27 వ సంభవించిన ప్రమాదంలో 375 మంది ప్రాణాలు కోల్పోయిన చాస్నాలా గనిలోనికి ఒక పెద్ద ఆనకట్ట నిర్మించబడినట్లు ఇండియన్ బ్యూరో స్టేరీ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. వి. దార్ మొన్న యిక్కడి పత్రికలవారికి తెలిపారు.

గోదావరికి వరద తాకిడి

రాజమండ్రి జులై 28

గోదావరినదికి వరద లొస్తున్నాయి. గత రాత్రి 6 గంటలకు నది నీటి మట్టం పాత బ్రిడ్జి వద్ద ప్రమాద స్థాయికి 49 అడుగుల తక్కువస్థాయిలో వుంది.

పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో సాలుసరి ప్రాతిపదికపై లంకభూముల లీజు

హైదరాబాదు, జులై 28

యర్రు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో లంక భూములకు సంబంధించి ప్రస్తుతం వున్న 228 సొసైటీలు రద్దయిపోయాయని. ప్రస్తుత సొసైటీలలో సభ్యులుగా వున్నవారికి ప్రాధాన్యతివిస్తూ, ఆ భూములను సాంవత్సరిక ప్రాతిపదికపై లీజు కివ్వాలని ఉత్తర్వులు చేశామని సహకార శాఖ మంత్రి శ్రీ దత్తిన సుబ్బారావు శాసనమండలిలో చెప్పారు.

ఈ సొసైటీలలో దుర్వినియోగం, యాజమాన్య అవకతవకలవల్ల సహకార శాఖ నుండి ఆర్థిక సాయం అందినందు లభించటం లేదని మంత్రి చెప్పారు.

ఒక్కొక్క సాగుదారునికి రెండున్నర ఎకరాలు చొప్పున కేటాయించాలని ఉత్తర్వు చేసినట్లు శ్రీ పై. వి. కృష్ణారావుకు మంత్రి చెప్పారు.

1976 ఆగస్టులో ఉత్తర్వులు చేసినట్లు తెలిపారు. 228 సొసైటీలలో 29 లేక అంతకు సాగుదార్లు వున్నట్లు శ్రీ సుబ్బారావు తెలిపారు. సాగుదార్లకు వ్యక్తిగత పట్టాలిచ్చిన అనంతరం ఆ భూములను అభివృద్ధి పనుల నిమిత్తం యిచ్చిన మొత్తాలను తిరిగి వారినుండి వసూలు చేస్తామని, ఆ పట్టాలు ఆధారంగా వారు బ్యాంకుల నుండి అప్పులు పొందవచ్చని ఎలా తమ ప్రశ్నలకు జవాబుగా మంత్రి చెప్పారు. [వి. వి.]

వైద్యోద్యోగుల ట్రేడ్‌యూనియన్ హక్కుల పునరుద్ధరణకు నిర్ణయం

ఆగస్టు ఒకటిన ప్రభుత్వ ఉత్తర్వు జారీ : ఆందోళన విరమణకు ఎంప్లాయీస్‌యూనియన్ నిర్ణయం

హైదరాబాద్, జులై 28

వైద్యోద్యోగుల ట్రేడ్ యూనియన్ హక్కులను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను సర్కారు అసోసియేషన్‌గా మార్చాలని 1975 ఆగస్టులో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును రద్దుచేస్తూ ఆగస్టు ఒకటిన ప్రభుత్వం మరో ఉత్తర్వును జారీ చేయవున్నది.

అనరక్ష్యతంగా వున్న సమస్యలను పరిష్కరించేందుకు యూనియన్ ప్రతినిధులతో అగస్టు 5నఆరోగ్యశాఖకార్యదర్శి సమావేశం ఏర్పాటు చేశారు.

తమకు వ్యాయం చేశారాలని ఈ నెల 11 నుండి రాష్ట్ర సచివాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ నిరాహార దీక్ష ప్రారంభించిన విషయం పాఠకులకు విదితమే. దీని కి తోడుగా రాష్ట్ర వ్యాపితంగా వైద్యోద్యోగులు ప్రదర్శనలు జరిపారు. వీరికి సంఘీభావంగా వలు యితర కార్మిక సంఘాలు సమీకృత మయ్యాయి.

హైదరాబాద్, యితర చోట్ల నదస్సులు జరిగాయి. ప్రభుత్వ నిర్ణయంద్వారా ఆందోళనను నిరాహారదీక్షలకు తాత్కాలికంగానాయిదా వేయాలని ఆంధ్రప్రదేశ్ వైద్యోద్యోగుల యూనియన్ నిర్ణయించింది.

ఈశాన్యప్రాంత పార్లమెంటరీ ఫోరం ఏర్పాటు

న్యూఢిల్లీ, జులై 28

పార్లమెంటు లోపల, వెలుపల ఈశాన్య ప్రాంత సమస్యలపై కేంద్రీకరించే నిమిత్తం 7 ఈశాన్య రాష్ట్రాల పార్లమెంటు సభ్యులు ఆ ప్రాంతం పార్లమెంటరీ ఫోరంను ఏర్పాటుచేశారు.

గతవారం 36 మంది పార్లమెంటు సభ్యుల సమావేశంలో ఈ ఫోరం ఏర్పాటు చేయబడిందని కన్వీనర్ శ్రీ పూర్ణనారాయణ్ సిన్హా పేర్కొన్నారు.

ఈ ఫోరంద మరో కన్వీనర్‌గా అస్సాం పార్లమెంటుసభ్యులు శ్రీ అహ్మద్ హుస్సేన్ కూడా నియమింపబడ్డారని ఆయన తెలిపారు

లోక్‌పాల్ బిల్లు లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ, జులై 28

దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న లోక్‌పాల్ బిల్లును హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

సభా కార్యక్రమ విధానంగూర్చి చర్చ జరుగుతున్న అభ్యంతరాలను స్పీకర్ శ్రీ కె. యస్. హెగ్డె తోసిపుచ్చిన తర్వాత బిల్లును ప్రవేశ పెట్టడానికి సభ అనుమతించింది.

28 క్లాజులతో కూడిన ఈబిల్లును సవేశపెడుతుండగా ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

ప్రవేశపెట్టబడ్డ లేదా పెండింగ్‌లోవున్న ఎవ్వరికైనా ఇదు సంవత్సరాల వ్యవధి మించకుండా దుష్ప్రవర్తనకు సంబంధించిన ఏ ఫిర్యాదు అయినా లోక్‌పాల్ పరిధిలోనికి వస్తుంది.

ప్రధానమంత్రి, పార్లమెంటు సభ్యులు, రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ బిల్లు పరిధిలోనికి వస్తారు.

అయితే పార్టీ ఉద్యోగులపై ఆరోపణలు వచ్చిన బిల్లు పరిధిలో హోం మంత్రి వివరించారు.

యమునకు వరద

న్యూఢిల్లీ, జులై 28

ఢిల్లీ వద్ద యమునానది నేటి ఉదయం 8 30 గంటలకు ప్రమాద సూచికకు 30 సెంటీ మీటర్లకు పైగా ప్రవహించుతోంది

నిన్న సాయంత్రం 8.30 గంటలకు ప్రమాదస్థాయికి చేరుకుంది గంటకు సుమారు 2 సెంటీమీటర్ల చొప్పున నీటిమట్టం పెరుగుతోంది.

విశాలాంధ్ర
1977 జులై 29 శుక్రవారం

బలహీనవర్గాలపై అత్యాచారాలు

"మెన్నన్న" బెల్చిలో భూస్వాములు పదకొండుమంది హరిజనులను, స్వర్ణకారులను పట్టపగలు సజీవదహనం చేశారు "నిన్న" కృష్ణాజిల్లా చినఓగిరాలలో నిరాయుధులైన వ్యవసాయ కార్మికులపై భూస్వాములు దాడిచేసి ఆడ, మగ అన్నచిచక్షణ లేకుండా పాశవిక చర్యలకు ఒడిగట్టి ఒకర్ని ఘోరంగా హత్య చేశారు. మరికొంతమందిని తీవ్రంగా గాయపరిచారు ఇలాంటి అతి నికృష్టమైన, అతి హేయమైన దమనకాండ ప్రతిరోజూ దేశంలో యెక్కడో ఒకచోట జరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరీ కేంద్రంలో జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి ఈ దుర్మార్గాల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నాయి. భూస్వాముల యిష్టారాజ్యానికి హద్దులు లేకుండా పోయింది. పెత్తందారీ వర్గాల ఘాతుకాలకు అవధులు లేకుండా పోతున్నాయి.

అంటరానితనం, యితర సాంఘిక పీడనలవంటి సమస్యలతోపాటు ప్రధానంగా భూసమస్యల సందర్భంగానే యిలాంటి ఘటనలు తరచుగా, అధికంగా జరుగుతున్నాయంటే భూస్వామ్య వర్గాలు, పెత్తందారీ వర్గాలు ఎంత బరితెగించి వున్నాయో అర్థమవుతున్నది. ఇన్నాళ్ళూ అరకొరగా అమలుజరిగిన భూసంస్కరణలను వెనక్కు తిప్పడానికే యీ వర్గాలు ప్రయత్నిస్తున్నాయన్న నగ్నసత్యం బయటపడుతున్నది. బలహీన వర్గాలపై ముఖ్యంగా హరిజనులవంటి వ్యవసాయ కార్మికులను అన్నివిధాలా అణచివేసి తిరిగి 'ఊడిగం' చేయించుకోవాలన్న దుష్టయత్నం యీ దౌర్జన్య సంఘటనల్లో యిమిడివున్నది

పైగా కేంద్ర ప్రభుత్వంతోసహా అనేక రాష్ట్ర ప్రభుత్వాలు భూస్వాముల వర్గాల కొమ్ముకాస్తున్నాయి బెల్చి ఘోరాన్ని రెండు సాయుధ దోపిడీవర్గాల మధ్య ఘర్షణగా చిత్రించిన కేంద్ర హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ 'మసిపూసి మారేడుకాయచేసే' ప్రయత్నం యిందుకు ప్రబల తార్కాణం. బెల్చీ వెళ్ళి ప్రత్యక్ష పరిశీలన చేసినవారు యిది భూస్వాములు హరిజనులు, యితర బలహీన వర్గాలపై జరిపిన ఘాతుకమేనని కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పినప్పటికీ, అదీ వెళ్ళినవారు జనతా పార్టీ ముఖ్యులే అయినప్పటికీ శ్రీచరణ్‌సింగ్ నిజాన్ని అంగీకరించకపోవడం చూసే ఆయనకు భూస్వామ్య వర్గాలపట్ల వున్న అవ్యాజానురాగం వ్యక్తం అవుతున్నది ఎవరికి ఎవరి అండదండలున్నా, ఎవరి అభయహస్తాలున్నా యీనాడు దేశంలో కార్మికవర్గం, వ్యవసాయ కార్మికవర్గం, పేద రైతాంగం, యితర బలహీనవర్గాలపై ప్రారంభమైన యీ ఎదురుదాడిని సవాల్‌గా తీసుకొని ఎదిరించడం దేశంలోని ప్రగతిశీల ప్రజాతంత్ర శక్తుల తక్షణ కర్తవ్యం వారి ప్రయోజనాలను రక్షించడం అత్యంత ఆవశ్యకమైన చర్య ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌నుండి అనేక మంది నాయకులు, బాధ్యులు యీ ఘటనలకు సంబంధించి ప్రకటనలు చేస్తున్నా, వాటి నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటామని, దోషులను శిక్షిస్తామని చెబుతున్నప్పటికీ కాలం గడిచేకొలదీ వాటికి విలువ లేకుండా పోతున్నది బలహీన వర్గాలపై అత్యాచారాల నివారణకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేయడంలాంటివైపై మెరుగు సంస్కరణలవల్ల ఏ మాత్రం లాభం లేదని యిదివరకే తేలిపోయింది.

ఇలాంటి సంక్లిష్ట పరిస్థితులలో ప్రగతిశీల రాజకీయ పార్టీలు, ప్రజాతంత్ర శక్తులు, యితర ప్రజా సంఘాలు ఐక్య పోరాటాల ద్వారా, భూస్వాముల దౌర్జన్యాలను ప్రతిఘటించి కష్టజీవుల ప్రయోజనాల రక్షణకు కంకణం కట్టుకోవడం ఒక్కటే ప్రత్యామ్నాయంగా వుండగలదనీ, యిందుకై యీ శక్తులు ముందుకు రావాలనీ, రాగలవనీ ఆశిస్తున్నాం.

పాకిస్తాన్‌లో రాజకీయ నాయకుల విడుదల

న్యూఢిల్లీ, జులై 28

రక్షణ చర్యల క్రింద కస్టడీలోకి తీసుకున్న రాజకీయ నాయకులను ఒకటి లేక రెండు రోజుల్లో విడుదల చేస్తామని అక్టోబర్‌లో జరిగే ఎన్నికల తేదీని త్వరలో ప్రకటిస్తామని పాకిస్తాన్ మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్ జనరల్ జియా ఉల్ హక్ నిన్న రాత్రి ప్రకటించినట్లు పాక్ రేడియో ప్రసారం చేసింది.

జాతిసుద్దేశించి చేసిన ఆకాశవాణి ప్రసంగంలో ఆగస్టు మొదటి తేదీ నుండి రాజకీయ కార్యకలాపాలు పునరుద్ధరించబడతాయని అయితే బహిరంగసభలు, పత్రికా ప్రకటనలు అనుమతింపబడబడవని తెలిపారు.

రాజకీయ నాయకులు తమ పార్టీ విషయాలను, ప్రణాళికలు, సమావేశాలు నాలుగోడల లోపల మాత్రమే జరుపుకోవలసి వుంటుంది. ఈ ఉత్తర్వులను ఎవరైనా ధిక్కరించినట్లయితే ఈ సడలింపును తిరిగి రద్దు చెయ్యవలసి వస్తుందన్నారు

ఎన్నికల జాబితాపై ఉన్నతాధికార కమిటీ విచారణను మిలటరీ ప్రభుత్వం అంగీకరించిందని చెప్పారు. ఎన్నికల కమీషనర్ త్వరలో వివరాలు ప్రకటించగలరని తెలిపారు

షెడ్యూలుకులాల సంక్షేమ సంఘ కార్యదర్శి ఖండన

విజయవాడ, జులై 28

గన్నవరం తాలూకా చినఓగిరాలలో హరిజనుడి హత్యకు బాధ్యులైన భూస్వాములపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల సంక్షేమ అసోసియేషన్ కృష్ణాజిల్లా కార్యదర్శి శ్రీ ఆర్.చంద్రరావు ఒక ప్రకటనలో కోరారు.

ఒక పథకం ప్రకారం భూస్వాములు దాడిచేసి యీ హత్య చేశారని, షెడ్యూల్డు కులాల మహిళలను తరిమి రపిలెలు చిందారని పేర్కొన్నారు షెడ్యూల్డు కులాలవాడ తమ పోరాటంలో భూములను సాగుచేసుకొనటానికి తగు రక్షణ లేదని పై ఘటన వెల్లడిస్తున్నదన్నారు. గ్రామాలలో భూస్వాములు ఆక్యాదారాలు జరగకుండా ప్రభుత్వం పూర్తిరక్షణ యివ్వాలని కోరారు.

జింబాబ్వే ప్రజల స్వాతంత్ర్య పోరాటంలో కొత్తదశ

తత్తరపడుతున్న బ్రిటన్, అమెరికాల "శిఖండుల" వేట

మారుమన్నప్ప పంచం

అరవై లక్షలమంది ఆఫ్రికా జాతీయులపై పెత్తనం అధికారం చెలాయిస్తున్న రొడీషియా (జింబాబ్వే) అల్ప సంఖ్యాక శ్వేతజాతి దురహంకారి ఇయాన్ స్మిత్ "ఆగస్టు 31 'న సార్వత్రిక ఎన్నికలు జరిపి "ప్రజా తీర్పు"ను పొందుతానని ప్రకటించడంతో అక్కడ కొత్త పరిస్థితులు ఏర్పడినాయి ఇప్పటికే ప్రధానంగా రెండు రంగాలలో - (1) అంగ్లో అమెరికన్ దౌత్య రంగం - 2 విమోచన పోరాటరంగం - జరుగుతున్న ప్రయత్నాలు, చర్చలు వగైరా తీవ్ర స్థాయికి చేరుకున్నాయి

మొదటి రంగంలో బ్రిటన్, అమెరికాలు జింబాబ్వే సమస్యకు శాంతియుత పరిష్కారం పేరుతో చర్చలు సంప్రదింపులు తదితర అనుకూల్యాలకు ప్రాధాన్యతనిస్తున్నాయి తమ చెప్పుచేతల్లో వుండేవారిని అధికారంలో కూర్చోపెట్టాలన్నది యీ పరిణామాలు

స్మిత్ ఎంత పెద్ద ఎత్తున ఆయుధాలు సేకరించినా జింబాబ్వే సుండ్రతి నెలా 1500-1/00 మంది శ్వేత జాతీయులు దేశం వదలి పెట్టి వెళ్ళిపోతున్నారు. అంటే సంవత్సరానికి 12 వేల మంది "కోడి" ఏళ్లలా పరిగెత్తినట్లుగా "వుండదు వీరి దేశ బహిష్కరణ యాత్ర".

దేశాల ప్రభుత్వం. అలాగే పోరాట పోరాటానికి తద్వారా దేశభక్తియుత సంఘటనకు పేద ప్రజలకు రాకుండా 'మోకాలడ్డా లన్నదే' వీరి లక్ష్యం. అందుకే స్మిత్ మొండి పైకరిని కళ్ళారా చూస్తూ విస్మయాలైన ప్రేక్షకులవలె అయిపోయారు బ్రిటన్, అమెరికా ప్రతినిధులు జెనీవా చర్చలతో సహా అన్ని ప్రయత్నాలకు ఇయాన్ స్మిత్ తూట్లు పొడిచాడు 1978 సెప్టెంబరు నాటికి స్వాతంత్ర్యం ప్రకటిస్తామని అంగీకరించిన ఇయాన్ స్మిత్ అడుగడుగునా అటంకాలు కల్పించాడు తాత్కాలిక ప్రభుత్వంచే రక్షణ పోలీసు శాఖలు తమకే కావలసడం, సార్వత్రిక పరిశీలన ఓటింగ్ ప్రతిపాదనకు తిరస్కరించడం నిర్బంధంలోవున్న విమోచన ఉద్యమ నాయకులను కార్యకర్తలను వదలి వేయడం వగైరా ప్రతిపాదనలు తిరస్కరించాడు.

పైగా మునుపెన్నడులేని విధంగా యితర ఆగ్నేయ రాజ్యాలపై దూరప్రాంతాలు జరపడంతో పాటు అంతర్యుద్ధంగా నిర్బంధకాండను తీవ్రతరం చేశాడు

గతంగతం అనుకొని తిరిగిపోతా "అంగ్లో అమెరికా వత్తిడి" ప్రాతిపదికగా అమెరికా బ్రిటన్‌లు తిరిగి చర్చలు ప్రారంభించనున్నాయి. వీటిలో భాగమే బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఓవెన్, అమెరికా విదేశాంగమంత్రి వైరన్‌లాన్స్ జరుపుకున్న చర్చలు

ఈ చర్చలు, సంప్రదింపులు ఏ స్థాయికి దిగజారిపోయాయో ఇయాన్‌స్మిత్ వ్యాఖ్య

మనుష్యుల చంపే సరదా గల కిరాయి గూండా లాంబ్

"స్మిత్ సైన్యం మొత్తంలో 25 శాతానికి పైగా విదేశీ కిరాయి మూకలున్నారు వీరిలో అధిక భాగం అమెరికావారు వియత్నాం యుద్ధంలో తన్నులు తినివచ్చినవారు వీరంతా వచ్చినదేశాలకు చెందినవారు కూడా వున్నారు. కెనడాకు చెందిన కిరాయిగూండామాత్యులాంట్ మొకాంబిక్ వాహద్దుల్లో హత్యం చేయడిందాడు స్మిత్ సైన్యంలో చేరడానికి ముందు ఇతగాడు ఆడు సంవత్సరాలు సిఐఎతన తిరో వున్నాడు ఇతనికి మనుష్యులను చంపడం సరదా. 1907 లో ఒక అమ్మస్తాందులో పూసకనే కాల్చుడా జరిపి ఇద్దరిని పొట్టన పెట్టుకున్నాడు, 1974 లో స్మిత్ సైన్యంలో చేరి తన సరదా తీర్చుకుంటున్నాడు

తను బట్టి తెలుసుకోవచ్చు కొత్తగా బ్రిటన్ అమెరికాలు ప్రారంభించిన దౌరవపై మీ అభిప్రాయం ఏమిటన్న ఒక పత్రికా విలేకరి ప్రశ్నకు స్మిత్ సమాధానం చెబుతూ "ఈ ప్రయత్నం ఆశారదని నేను అనను ఇదిగాకపోతేమాంకొటో" అన్నాడు అంటే కాలయాపన జరుగుతుంటే తన గద్దెకు ఎలాంటి ప్రమాదం లేదన్నది ఆయన రీమా,

దేశభక్తియుత సంఘటన అపూర్వ ఐక్యత

ఇది ఇలావుండగాజింబాబ్వేదేశభక్తియుత సంఘటన నిర్వర్తోముఖంగా అభివృద్ధి సాధిస్తున్నది, తోసువాన్‌కోమా నాయకత్వంవున్న జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్ (జాపు) రాజధ్ముగాబె నాయకత్వంవున్న జింబాబ్వే ఆఫ్రికన్ పీపుల్స్ యూనియన్ (జాను)లు విలీనమై దేశభక్తియుత సంఘటనగా రూపొందాలని నిర్ణయించాయి ఇదివరకటినుండే దేశభక్తియుత సంఘటన పీపుల్స్ సైన్యం ఆవిర్భవించి విమోచన పోరాటాన్ని కొనసాగిస్తున్నది."జింబాబ్వేలో శ్వేతజాతి దురహంకార ప్రభుత్వాన్ని, పాలనను అంతం చేయడమే కాన్ని రూపొందించారు

పలసవాదుల "తత్తర"

దేశభక్తియుత సంఘటన సుసంఘటిత సంస్థగా రూపొందడంతో బ్రిటన్, అమెరికాలకు తత్తర పుట్టింది దిన దిన ప్రవర్ధమానమౌతున్న యీసంఘటన వారిపట్ల 'నాకు నిగా' రూపు దాల్చుతున్నది అందుకే వారు కొత్త పన్నాగాలు పన్నుతున్నారు ఏమిటని? ఈ సంస్థపోటీగా కొంతమంది సైంధవులను, శిఖండులను అడ్డంపెట్టాలన్నదే వారి ఎత్తు అంగోలాలోమాదిరిగా యీనిటా ఆఫ్ యూనియన్ ఎలా వంటి పోటీ సంస్థలను తయారు చేయాలని చూస్తున్నారు దినికి ఇన్నాళ్ళ విదేశాల్లో వుండి యిప్పుడు స్వదేశం చేరుకున్న ముగురోవ నిధులను వినియోగించుకోవాలని చూస్తున్నారు వీరు అనువర్గంలేని "ఆఫ్రికా జాతీయనాయకులు" వీరు బ్రిటన్, అమెరికా ప్రతినిధులు, ఓవెన్, వాన్స్‌లతో చర్చలకు దిగుతున్నారు దక్షిణం ఎన్నికలు జరిపి క్రమానుగతంగా అధికారం అప్పగించాలన్నదే వీరి అభిప్రాయం. అండ్మీన్ ఉచ్చుల్లో పడ

రొడీషియా ప్రధాని ప్రభుత్వం 10 లక్షల మంది ఆఫ్రికా జాతీయులను నిర్బంధ శిబిరాలలో వుంచింది వీటిని "రక్షిత శిబిరాలు" అని ముద్దు పేరు పెట్టారు

ఇలాంటి "సంఘటిత శిబిరాల్లో"2 లక్షల మంది మా తమే వున్నారన్నది స్మిత్ ప్రభుత్వ వాదన ఇలాంటి వాటిని ఆర్మీ యితర ఆక్రమిత ప్రాంతాల్లో నాజీ హిట్లర్ వియత్నాంలో అమెరికనులు ఏర్పాటు చేశారు

డమే. కాని దేశ భక్తియుత సంఘటన మాత్రం ముందు ఆఫ్రికా జాతీయులకు స్వాతంత్ర్యం ప్రకటించాలని, ఇయాన్‌స్మిత్ పైదొరగాలని తర్వాత సార్వత్రిక ఎన్నికలు జరపాలని డిమాండ్ చేస్తున్నది ఇది జరక్కపోతే పాయింటుపోరాటమే మార్గం అని ఇరక్కపోతే ఇందుకు యీనెల 25 న బహిరంగ సభలు జరిగిన ఆఫ్రికా అగ్రనాయకులు అధినేతలుకూడా అంగీకరించినన్నద్ధం కావాల్సిందిగా ఆదేశించాడు జింబాబ్వే ప్రజాస్వాతంత్ర్య సమరం సత్వరికాలు సాధించే రోజు ఎంతో దూరాన లేదు.

— సారథి

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డికి పలువురు ప్రముఖులఅభినందనలు

న్యూఢిల్లీ జులై 28

వివిధ దేశాల అధినేతలు ప్రభుత్వ అధిపతులవద్ద నుండి రాష్ట్రపతి భవనానికి అధిక సంఖ్యలో అభినందన సందేశాలు వస్తూనే వున్నాయి

సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ ప్రెసీడియం ఛైర్మన్ యస్ బెజ్నెవ్ అర్జెన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్ ఎక్ చోనేకరి, శ్రీలంక అధ్యక్షులు విలియం గోపల్లవ, ఆస్ట్రియా అధ్యక్షులు డాక్టర్ రుడాల్ఫ్ కిన్‌స్బ్రూనర్, జెకోస్లోవేకియా అధ్యక్షులు డాక్టర్ గుస్తావ్ హుసాక్, నార్వేరాజు ఓలవ్, మాల్దివ్ అధ్యక్షులు అమీన్ ఇబ్రహీంనాసిర్, మారిషస్ ప్రధాని సర్ శివసాగర్ రాంగులాం తదితరులు ఈ సందేశాలు పంపిన వారిలో వున్నారు.

బ్రెజ్నెవ్ శుభాకాంక్షలు

బ్రెజ్నెవ్ పంపిన తన సందేశంలో యిలా పేర్కొన్నారు

భారత రిపబ్లిక్ రాష్ట్రపతి పదవికి మీరు ఎన్నికైన సందర్భంగా మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ ఆనందదాయకమైన సందర్భంగా సోవియట్ యూనియన్, భారత్ మధ్య వున్న సాంప్రదాయకమైన మైత్రీ సంబంధాలు, సర్వతోముఖ సహకారం మన ఉభయ దేశాల, మొత్తం ప్రపంచ పక్షాన సంక్షేమానికి దోహదపడేలా పటిష్టమవుతాయని నేను నమ్ముతున్నాను

సోవియట్ యూనియన్ సుప్రీం సోవియట్ ప్రెసీడియం ఛైర్మన్ యస్ బెజ్నెవ్ అర్జెన్ డెమోక్రటిక్ రిపబ్లిక్ స్టేట్ కౌన్సిల్ ఛైర్మన్ ఎక్ చోనేకరి, శ్రీలంక అధ్యక్షులు విలియం గోపల్లవ, ఆస్ట్రియా అధ్యక్షులు డాక్టర్ రుడాల్ఫ్ కిన్‌స్బ్రూనర్, జెకోస్లోవేకియా అధ్యక్షులు డాక్టర్ గుస్తావ్ హుసాక్, నార్వేరాజు ఓలవ్, మాల్దివ్ అధ్యక్షులు అమీన్ ఇబ్రహీంనాసిర్, మారిషస్ ప్రధాని సర్ శివసాగర్ రాంగులాం తదితరులు ఈ సందేశాలు పంపిన వారిలో వున్నారు.

బ్రెజ్నెవ్ శుభాకాంక్షలు

బ్రెజ్నెవ్ పంపిన తన సందేశంలో యిలా పేర్కొన్నారు

భారత రిపబ్లిక్ రాష్ట్రపతి పదవికి మీరు ఎన్నికైన సందర్భంగా మీకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను ఈ ఆనందదాయకమైన సందర్భంగా సోవియట్ యూనియన్, భారత్ మధ్య వున్న సాంప్రదాయకమైన మైత్రీ సంబంధాలు, సర్వతోముఖ సహకారం మన ఉభయ దేశాల, మొత్తం ప్రపంచ పక్షాన సంక్షేమానికి దోహదపడేలా పటిష్టమవుతాయని నేను నమ్ముతున్నాను

జయప్రకాశ్ అభినందనలు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నూతన రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డికి అభినందనలు తెలుపుతూ ఒక టెలిగ్రాం పంపారు.

రాష్ట్రపతితో శ్రీ చరణ్ సింగ్ ప్రభృతుల భేటీ

హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ ఎ వి వాజ్‌పాయ్ సమాచారశాఖ మంత్రి శ్రీ ఎర్ కె అద్వాని లు నిన్న రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

శ్రీ రెడ్డిని కలుసుకున్నవారిలో యింకా క్యాబినెట్ కార్యదర్శి శ్రీ యన్. కె ముఖర్జీ, అటార్నీ జనరల్ శ్రీ యస్. వి. గుప్తా, కంట్రోలర్, ఆడిటర్ జనరల్ శ్రీ ఎ. కె. ఝా, ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ యస్. యల్ షక్‌దార్, యు పి. యస్. పి. ఛైర్మన్ శ్రీ ఎ ఆర్ కిద్వాయ్, ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్ ప్రొఫెసర్ లక్డావాలా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ జగ్‌మోహన్, కేంద్ర కార్యదర్శి శ్రీ కేదారినాథ్ సాహనీ తదితరులు వ్యక్తం చేస్తున్నాను స్నేహపూరిత భారత ప్రజల అభివృద్ధికి సంక్షేమానికి, ప్రగతికి మీరు చేసే కృషి విజయవంతం కావాలని నేను ఆశాంక్షిస్తున్నాను"

పోస్టులు

అమాయక పేద మేదరులపై అటవీశాఖ అధికారుల జులుం: ప్రత్యక్షచర్య తప్పదా?

మహాకయా :

ఆంధ్ర ప్రదేశ్‌లోని వెదురు పారిశ్రామికులలో (మేదరులు) మాటికి 99 మంది పాలా పేదవారు, నిరక్షరాస్యులు,- తరతరాలుగా వెదురు వృత్తినే నమ్ముకొనివున్నారు.

ఈ పరిస్థితిలో గత ఐదేళ్ళ నుండీ స్వార్థపర వ్యాపార వర్గాలు వెదురు ధరలను కృత్రిమంగా విపరీతంగా పెంచుతున్నందున, దానికి తోడు ప్రభుత్వం పేదరిల్లులకు వెదురు కూపులను రేలాయిస్తున్నందున యీ వృత్తికి అవసరమయినంత వెదురు లభ్యంగాక వృత్తే సతమవుతోయి, దానిమీద ఆధారపడిన వేలాది జీవితాలు నిరుద్యోగానికి గురయ్యే ప్రమాదం ఏర్పడుతుంది.

దీనితోపాటు వీరి, భవిష్యత్తుకు సంబంధించి కొన్ని ప్రధానమయిన కోర్కెలతో ముఖ్యమంత్రి, తదితర మంత్రులకు ఆంధ్ర ప్రదేశ్ మహేంద్ర (మేదర) సంఘ ప్రతినిధివర్గం 1976 నవంబరు 2 న రాష్ట్ర సచివాలయంలో వ్యయంగా కలుసుకొని జ్ఞాపనపత్రం సమర్పించింది కాని యీ నాటికీ, ఫలితం శూన్యం.

ఇదిలా వుండగా కర్నూలు జిల్లా నంద్యాల డివిజన్‌లోని నంద్యాల గాజులపల్లి ఆర్ ఎస్. గాజులపల్లి ప్రాంతాలలో మేదరులు వెదురుతో తయారుచేసిన దువలు, చేటలు వినతకర్రలు వగైరా వస్తువులను యితర గ్రామాలలో అమ్మేందుకు తీసుకువెళ్ళే సందర్భాలలో అటవీశాఖవారు అడ్డగించి వాటితో పాటు యిళ్ళలోనికి దొర్జన్యంగా ప్రవేశించి యిళ్ళలోని వస్తువులను కూడా జప్తుచేస్తూ 'కాంపౌండు' పేరుతో వంపిలి, వేలు ఈ పేదవారి మీద ఖర్చయింది గుంటలు, తగిన రశీదులు కూడా యివ్వకపోవటం లాంటి దాడులను పూనుకున్నారు.

ఈ తట్ట వ్యతిరేక చర్యలపై నంద్యాల డివిజన్‌లోని మాసంమీయులు స్థానిక అధికారులకు మహజర్లు సమర్పించుకున్నారు చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, హైదరాబాద్ వారికి విషయం తూంలో తెలియచేశారు. కాని అటవీ శాఖాధికారుల జులుం యథాస్థితిగానే కొనసాగుతున్నది.

అంతేగాక నంద్యాల డివిజన్‌లోని ఫారెస్టు అధికారులు యీ అమాయక విద్య పేదలను భయపెట్టి తెల్లకాగితాలపై సంతకాలు, వేలిముద్రలు చేయించుకున్నారు.

ఈ దారుణ పరిస్థితిలో ఫారెస్టు అధికారుల జులుంకు విసుగుగా, తమ మనుగడ కోసం నంద్యాల డివిజన్‌లోని మేదరులు ప్రత్యక్ష చర్యకు పూనుకొనవలసి వస్తోంది. కనుక ప్రభుత్వం సత్వరమే జోక్యం చేసుకొని అనవసర్యం జులుం సాగిస్తున్న ఫారెస్టు అధికారులపై కఠిన చర్యలు తీసుకొని, ఈ అమాయక పేదప్రజల కోర్కెలు తీర్చి న్యాయం కలుగ జేయవలసిందిగా కోరుతున్నాం.

ఇట్లు
నోముల ఆదినారాయణ
ప్రధాన కార్యదర్శి
ఆంధ్రప్రదేశ్ మహేంద్ర (మేదర) సంఘం
నెల్లూరు

25 ఏళ్ల క్రితం-నేడు

విశాలాంధ్ర
మంగళవారం, జులై 29, 1952

వెంటనే ఆంధ్రరాష్ట్ర నిర్మాణం

మద్రాసు జులై 28

సత్వరాంధ్ర రాష్ట్ర సాధనకోసం వివిధ రాజకీయ పార్టీల నాయకులను, వివిన్న వ్యక్తులను వారిని మంత్రి చేరువకు లేవడానికి ఒక ప్రత్యేక కమిటీని నియమించుతూ ఇక్కడ నిన్న సమావేశమైన ఆంధ్ర శాసనసభ్యులు ఒక తీర్మానంచేశారు.

ఆ కమిటీలో ఈ క్రింది వారున్నారు: గాడిచర్ల హరిసర్వోత్తమరావు (ఆంధ్ర మహా సభాధ్యక్షుడు), ప్రొఫెసర్ దామెర్ల వెంకట్రావు (కాంగ్రెస్, ఎమ్ వెంకటసుబ్బారెడ్డి (సోషలిస్టు), ఎమ్ సిద్దనగౌడ్ (ప్రజా పార్టీ), తరిమెల నాగిరెడ్డి (కమ్యూనిస్టు) వాసిలాం గోపాలకృష్ణయ్య స్వతంత్ర, కె వి రామశేషం (లోక్ పార్టీ) ఉప్పూరు కుమారరాజా (కాంగ్రెస్), పసుపులేటి సూర్యకాంతారావు (ప్రజాపార్టీ)

మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రదేశపు పాంతాలతో వెనువెంటనే రాష్ట్రాన్ని నిర్మించాలని ఒక తీర్మానంలో ఎమ్ వేశారు కోరారు.

* * *

తెలంగాణా ప్రజల బలీయవాంఛ

విజయవాడ జులై 26

ఆంధ్ర భూమికోసం పాంచిన పోరాన్ని గూండా దర్జాలంటూ కొట్టివేయకోవాలి అందుకని ఆంధ్రనుండి అనేకమంది వచ్చి తాత్కాలిక పరిస్థితులు అర్థం చేసుకోండి అని తెలంగాణా ప్రజలు చెప్పినట్లు ఇటీవలే తెలంగాణా పర్యటన ముగించుకొని తిరిగివచ్చిన ఆంధ్ర యువజన ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బొల్లి ముంత శివనాగకృష్ణుడు నేడొక ఎతికా గోష్ఠిలో తెలిపారు

జాతీయ రహదారులపై టోల్ వసూళ్ల రద్దు

ఆర్థికశాఖ ఆదేశాలు

న్యూఢిల్లీ, జులై 28

జాతీయ రహదారులపై టోల్ వసూళ్ల రద్దు ఆదేశాలు ఆర్థికశాఖ జారీచేసింది. ఈ ఆదేశాలు ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తాయి. ఈ ఆదేశాలు ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తాయి. ఈ ఆదేశాలు ఆగస్టు 1 నుండి అమలులోకి వస్తాయి.

ఔట్‌డోర్ షూటింగ్ యూనిట్ ఏర్పాటు

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాదు జులై 28

రాష్ట్ర పరిధి అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ఔట్‌డోర్ షూటింగు యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని నిన్న శాసనసభలో ఆర్థిక,సమాచారశాఖ మంత్రి శ్రీ పి.రంగారెడ్డి తెలియ చేశారు.

వివిధ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ రంగారెడ్డి యీ యూనిట్‌ను డాక్యుమెంటరీలు తీయటానికి మాత్రమేగాక ఇతరులకు అద్దెకు కూడా యివ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు.

రు 30 లక్షలవ్యయంతో ఈ యూనిట్‌ను కొనుగోలు చేస్తున్నామని, అన్నపూర్ణ స్టూడియోకు ఆనాటి మార్కెట్ రేటుకే అమ్మాము కాని, మినహాయింపులేమీలేవని, ప్రఖ్యాత దర్శకులు, నిర్మాత శ్రీ యల్. వి. ప్రసాద్‌కు కలర్ ప్రొసెసింగ్ వెంకట్రావుకు అసలు స్థలమే దొరకటంలేదని ఆయన చెప్పారు.

ఎల్లో జర్నలిజం (వార్తాపత్రిక), బ్లాక్ మెయిలింగ్‌జేసే పత్రికలపై చర్య తీసుకోవాలని, అలాంటివి రాకుండా చూడాలని, ప్రభుత్వం కృషి చేస్తుందని కమ్యూనిస్టు నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణుడు సమాధానంగా తెలిపారు.

రాష్ట్రంలోని పత్రికలు, ప్రత్యేకించి పత్రికా రచయితలు ప్రభుత్వంతో సహకరిస్తున్నారని శ్రీ రంగారెడ్డి తెలిపారు.

నివేదయాత్రకాశాఖ మంత్రి శ్రీ దేవానంద రావు సమాధాన మిచ్చిన అనంతరం కోత తీర్మానాలను తిరస్కరించి పద్దులను సభ ఆమోదించింది.

మారుతున్న పరిస్థితులకనుగుణ్యంగా పాలనా యంత్రాంగంలో మార్పులు

సాధారణ పద్దులపై శాసనసభ చర్చలో శ్రీ శ్రీకృష్ణ సూచన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 28

మారుతున్న పరిస్థితులకనుగుణంగా పరిపాలనా యంత్రాంగాన్ని చురుకైన స్వభావం గలదిగా రూపొందించాలని నేటి శాసనసభలో కమ్యూనిస్టునేత నాయకులు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ సూచించారు.

జి ఎ. డి, గవర్నర్, మంత్రిమండలి పద్దులపై చర్చలో పాల్గొంటూ శ్రీ శ్రీకృష్ణ శేషం శిస్తు వసూళ్ల - శాంతి భద్రతల పరిరక్షణకే పరిమితమైన బ్రిటిష్ పరిపాలనా యంత్రాంగాన్ని - సమూలంగా సంస్కరించాల్సిన ఆవశ్యకతను 1954లోనే రాష్ట్ర పరిపాలనా సంస్కరణల కమిటీ" ఏపారను చేసిందని గుర్తు చేశారు.

సచివాలయంలో ఒక్కొక్క ఫైలు "నోట్" వ్రాస్తూ వివిధ డిపార్టుమెంటులకు తెలుగకుండా ఆయా శాఖల అధికారు ఒక్కచోట కూర్చుని పైళ్ళను త్వరగా పరిశీలించాలని ఆయన సూచించారు.

పైళ్ళ నడకలో కొంత అభివృద్ధి కనిపించినా అది అవసరానికి తగినంతగా లేదని ఆయన విమర్శించారు. ప్రస్తుత పని ఎదావన్నా సమగ్రంగా మార్చాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు

భూస్వాములు,గుత్త సంస్థలు రజ్జు పెట్టి ప్రభుత్వ సిద్ధాంతాలు బడ్జెట్‌లను కూడా తమ కనుకూలంగా మలచుకుంటున్నారని పైరవీల విషయంలో మంత్రులు, శాసనసభ్యులుకూడా అత్మపరిశీలన చేసుకోవాలని ఆయన అన్నారు.

జిల్లా పరిపాలనాయంత్రాంగం

గ్రామీణ ప్రాంతంలో జనాభా ప్రాతిపదికపై గ్రామాధికారులను నియమించాలని సమాధార సేకరణకై ప్రత్యేకంగా శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని, వివిధ శాఖలను పునర్వ్యవస్థీకరించాలని ఆయన కోరారు.

ప్రభుత్వ సిద్ధాంతాన్ని ప్రచారంచేసే విధంగా మన ప్రచారం వుండాలిగాని, ఎల్లో జర్నలిజం-బ్లాక్ మెయిలింగ్‌ను ప్రోత్సహించే విధంగా వుండకూడదన్నారు.

వత్తికలు-విద్యా గోమెంకాలాంటి గుత్తాధిపతుల చేతుల్లో వున్నంత కాలం పత్రికా స్వేచ్ఛ కొనసాగడంవల్ల ఆ గుణాధిపతులు తరే మేలు జరుగుతుందిగాని మరొకటిరాదని ఆయన వివరించారు.

ఒక వర్గ దృక్పథంతో దౌర్జన్యాలకు గురైన సామాన్య ప్రజల కనుకూలంగా పరిపాలనా యంత్రాంగాన్ని పునర్వ్యవస్థీకరించాలని ఆయన అన్నారు.

జిల్లా కలెక్టర్ల పాత్రపై శ్రీరాములు విమర్శ

అవినీతి నిర్మూలనా పైకుండి క్రిందకు ప్రవహిస్తున్నదని, జిల్లా కలెక్టర్లు పాలక పార్టీకి గత ఎన్నికలలో ఏజెంట్లుగా వ్యవహరించారని జనతాపార్టీ ఉప నాయకులు శ్రీ ఎ శ్రీరాములు వి

ఇంటి గదుల్లోకి సూర్య రశ్మి

న్యూఢిల్లీ, జులై 28

నగరపు వెలుగు నేరుగా ప్రవేశించటం చోటికి సూర్యరశ్మిని వంపే వస్త్రతిని సోవియట్ శాస్త్రజ్ఞులు కనిపెట్టారు

వెలుతురు ప్రతిబింబించే సామాగ్రి ద్వారా అద్దాలు అమర్చిన పరికరాలలోనికి సూర్య కిరణాలను ప్రవేశపెడతారు ఈ కిరణాలు చిట్టచివరకు "డిపిం"లో చేరతాయి

ఈ దీపం పొడవుపాటి గొట్టంలా వుంటుంది దీర్ఘప్రయాణం ద్వారా కూడా కిరణాలు తమ వెలుగును కోల్పోవు వివరకు గదిలో ప్రవేశిస్తాయి

పూగర్భ గదులకు, సినిమా హాళ్ళకు, సంగీత సభలకాలకు, నివిధ కర్మాగారాలకూ ఈ పద్ధతి బాగా ఉపకరిస్తుంది

ప్రధాన మంత్రికి చంద్రప్పన్ సలహా

న్యూఢిల్లి, జులై 28

విరుద్యోగ సమస్య పరిష్కారానికి పెట్టుబడిదారీ విధానం విడనాడవలసింపిగా నిన్న లోక్‌సభలో ప్రధాన మంత్రికి కమ్యూనిస్టు పక్షులు శ్రీ చంద్రప్పన్ సలహా ఇచ్చారు

పెట్టుబడిదారీ విధానం, కమ్యూనిజం రెంటికీ నేను దూరంగా వుంటాను అని ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ అన్నారు

ఆ విధానాన్ని అనుసరించినవారెవరూ విజయవంతం కాలేదని శ్రీ చంద్రప్పన్ అన్నారు

ఏ విధంగా విజయం సాధించలేమో మీరే చూడగలరని ప్రధాని అన్నారు

శ్రీ చంద్రప్పన్ మీద విజయవంతం కావాలని నేను వాంఛిస్తున్నాను అయితే నా అనుమానాలేవో నాకున్నాయి

శ్రీ దేశాయ్ నిత్యకంకితులు ఎప్పటికీ విజయం సాధించలేరు

భూ సంస్కరణల చట్టం అమలుకై వేద పజల పోరాటాలు : ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపు

హైదరాబాదు జులై 28

భూసంస్కరణల చట్టం అమలులోను, మిగులు భూమి పంపిణీలోను రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న విపరీత జాప్యాన్ని ఖండిస్తూ చట్టాన్ని అమలు జరిపించుకునేందుకు పోరాటాలకు సంసిద్ధంకావాలని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి లక్షలాది వ్యవసాయ కార్మికులకు, భూమిలేని పేదలకు పిలుపునిచ్చింది

ఈ నెల 22 23 తేదీలలో జరుగనున్న ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం ఆమోదించిన తీర్మాన పూర్తి పాఠం ఇలా వుంది

1972 లో జాతీయస్థాయిలో ప్రవేశపెట్టబడిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూముల పరిమితి చట్టం రాష్ట్రపతి ఆమోదం అనంతరం 1973 జనవరిలో చట్టమైంది 1975 జనవరి నుండి దాని అమలు ప్రారంభిస్తుంది

అమలుజరగని వాగ్దానం

చట్టాన్ని అమలుపరచటం జరుగుతుందని మిగులుభూముల పంపకం 1976 అక్టోబరుకల్లా పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు

భూముల రికార్డులు తయారు చేయడం ద్వారా తప్పనిసరి పరిస్థితుల్లో భూమిని పంపిణీ చేయడం ద్వారా చట్టం అమలును వైపల్యం చేసేందుకు భూస్వాములు అన్ని రకాల యత్నాలు చేశారు అక్కడక్కడ కొన్ని మినహాయింపులున్నప్పటికి అటువంటి అవినీతికి పాల్పడిన అధికారులపై తగ్గ చర్యలు తీసుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది

పాలనపరమైన విధానాలే అనేక అన్యాయాలకు అవకతకలకు కనిపించాయి అశ్యం తం తెలియచేస్తూ పిటిషన్లు పెట్టుకున్న వారికి నోటీసులు జారీచేయకుండానే విచారణ జరపటం జరిగింది

13 లక్షల ఎకరాలకుపైగా మిగులు భూమి

రాజస్వ లెక్కల ప్రకారం ట్రిబ్యునల్ లో 12 54 230 ఎకరాల మెట్ట భూమి మరి 98,445 ఎకరాల మాగాణి మిగులుగా ఎక్కటించారు అయితే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని భూమిలేని పేదలకు పంచిన మిగులు అక్ష ఎకరాల మెట్ట 7 వేల ఎకరాల మాగాణి మాత్రమే వున్నది అవినీతికరం అధికారులు, టౌపాముల యీ మిగులు భూములను తమ బంధువులకు కేటాయించేసేందుకు ప్రయత్నిస్తున్నారు తద్వారా భూముల యాజమాన్యాన్ని కొనసాగించుకోవచ్చునని ఆశిస్తున్నారు జిల్లా స్థాయి అప్పీలేట్ ట్రిబ్యునల్‌లో 8 లక్షల ఎకరాల మెట్ట 50 వేల ఎకరాల మాగాణికి సంబంధించిన కేసులు యింకా పెండింగ్‌లోనే వున్నాయి అని లేటెస్ట్ కోర్టులో వుండగానే మరో రెండు లక్షల ఎకరాల భూమి యితర వ్యక్తుల ఆధీనంలో వున్నది

అమ్మకం ఒప్పందం దానికి సంబంధించిన విషయాలపై హైకోర్టు తీర్పుపై రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీలుకు

పేదలనిరాశ

ఇప్పటి జరిగిన యిప్పటివరకు లభించిన భూములను త్వరలోనే పంచబోతున్నారని ఆశ పెట్టుకున్న భూమిలేని పేదలు నిరాశ చెందుకున్నారు అదేతంలేని అప్పీలుల లిటిగేషన్‌లు కోర్టుల నే ఉత్తర్వులు ఎప్పటికి ముగుస్తాయో ఎవరికి తెలియదు ఈచట్టం అమలు చేయవలసిన బాధ్యతగల నిరంకుశాధికారులు చట్టంపట్ల దాని అమలుపట్ల లేశమాత్రమైన గౌరవాన్ని ప్రదర్శించడంలేదు

నష్టపరిహారం హెచ్చింపు

అంతంలేని యీ లిటిగేషన్‌లకు స్వస్తి చెప్పి భూములను భూమిలేని పేదలకు పంచాలంటే అనర్హతి రాష్ట్ర ప్రభుత్వంకూడ చూపించడంలేదు మరోవైపున భూస్వాములకు చెల్లించే నష్టపరిహారాన్ని పెంచేందుకు భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని సవరించేందుకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించారు

భూగరిష్ఠ పరిమితి చట్టము అమలులోను మిగులు భూములను భూమిలేని పేదలకు పంచడంలోను రాష్ట్ర ప్రభుత్వం ప్రదర్శిస్తున్న విపరీత జాప్యాన్ని ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి నిశితంగా ఖండిస్తున్నది ఈ లిటిగేషన్‌లకు అంతం చెప్పి, భూగరిష్ఠ పరిమితి చట్టాన్ని అమలు పరిచేయవలసిందిగా నిరంతర పోరాటంజరపవలసిందిగా గ్రామీణ ప్రాంతాలలోని లక్షలాది వ్యవసాయ కార్మికులకు, యితర శ్రామిక వేదికకు ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి పిలుపిస్తున్నది

నెల్లూర్లో విద్యార్థుల సైకిల్ ర్యాలీ

నెల్లూరు జులై 28

హాస్టల్‌లో భోజనం హెచ్చింపును నిరసనగా నెల్లూరులోని విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యాన నేడిక్కడ వి ఆర్ లా కాలేజి సర్వోదయ కాలేజి తదితర కాలేజీల విద్యార్థులు 50 మంది సైకిల్ ర్యాలీ జరిపారు

హాస్టల్ రేట్లు సామాన్య మానవునికి అందుబాటులో వుండేలా తగ్గించాలని డిమాండ్ చేశారు

వి ఆర్ కాలేజీనుండి బయలు దేరిన ప్రదర్శన మెయిన్ రోడ్డుగుండా పాత కలెక్టర్ కార్యాలయం చేరింది

ఈ విషయంపై జోక్యం చేసుకొని హాస్టల్ రేట్లు తగించేలా చూడవలసిందిగా విద్యార్థి ప్రతినిధివర్గం జిల్లా రెవెన్యూ అధికారికి విజ్ఞాపన పత్రం సమర్పించింది విద్యార్థులు హాస్టల్ యజమానుల మధ్య సంప్రదింపులకు ఏర్పాటు చేస్తానని అయన హామీ ఇచ్చారు

ఈ కార్యక్రమానికి విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎం ఆర్ సత్యనారాయణ జి. వి కృష్ణారావు, బి వి ఎస్ అమరనాథ్ ఎం సుధాకర్ మురళీధర్ నాయకత్వం వహించారు

రాజమండ్రిలో

రాజమండ్రిలో హాస్టల్ రేట్లు తగ్గింపును కోరుతూ నిన్న వద్దాణ విద్యార్థి ఫెడరేషన్ తరపున సిల్ కలెక్టరుకు మెమొరాండం సమర్పించబడింది

హాస్టల్ యజమానులతో సమావేశం ఏర్పరచి విద్యార్థుల కోర్కెలకు న్యాయం చేకూర్చుతానని సబ్ కలెక్టరు హామీ యిచ్చారు

పట్టణంలో విద్యార్థులకు ఒకే ఒక హాస్టల్ వున్నందున యితర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు హాస్టల్ తప్ప వేరే సౌకర్యంలేదని "బి క్లాసు హాస్టళ్లలో నెలకు భోజనం రేటు రు 1.20 వుండటం విద్యార్థులు భరించ లేకున్నారని, టిఫిన్ రేట్లు కూడా చాలా ఎక్కువేనని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు

మెమొరాండం యిచ్చిన వారిలో జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కన్వీనర్ శ్రీ కిల్లి కృష్ణారావు వద్దాణ ఫెడరేషన్ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ శ్రీకృష్ణదర్శ శివట్టాలి, సహాయ కార్యదర్శి శ్రీ ఎం మధుసూదన రావు వున్నారు (వి వి.)

ఫ్యాక్టరీ ప్రమాదంలో బాలుని మృతి

విజయవాడ జులై 28

నిడామానూరు న్యూగాంధీవద్దగల చూపిన మెడికల్ ఫ్యాక్టరీలో పని చేస్తున్న విజయవాడ అనే ఎనిమిదు సంవత్సరాల బాలుడు యీ నెల 27 వ తేదీన జరిగిన ప్రమాదంలో మరణించాడు

ఈ ఫ్యాక్టరీలో యంత్రాలకు రక్షణ కల్పించే వైద్యు లేవు ఆ తేగాక ఫ్యాక్టరికి లైసెన్సుకూడాలేదు వద్దాణంలో వున్న చూపిన ఫ్యాక్టరీల పరిస్థితి అంతా యిదే విధంగావున్నది దీనిపై ప్రభుత్వంతక్షణం చర్యలు తీసుకోవాలని విజయవాడ జిల్లా లైన్, అండ్, డాల్ పరిశ్రమల యూనియన్ కార్యదర్శి శ్రీ సయ్యద్ హుస్సేన్ ఒకప్రకటనలో కోరారు.

ఇండో జి డి. ఆర్. మైత్రీ సంఘ కౌన్సిల్ సమావేశం

హైదరాబాదు, జులై 28

ఈ నెల 31 న హైదరాబాద్‌లో రాష్ట్ర ఇస్కాన్, శాంతి సంఘాల కౌన్సిళ్ళ సమావేశం జరగనుంది అదే రోజు ఇండో జి డి ఆర్ మైత్రి సంఘం రాష్ట్ర కౌన్సిల్‌కూడా సమావేశ మవుతుందని శ్రీ గూడవల్లి నాగేశ్వరరావు తెలియచేస్తున్నారు

ఉస్మానియా వి.సి.గా శ్రీ రామిరెడ్డి

హైదరాబాదు, జులై 28

ఉస్మానియా విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ జి. రామిరెడ్డి పేరు మిరుమిళ్లెరగు

శ్రీ రామిరెడ్డి ఇప్పటి వరకు విశ్వవిద్యాలయ ఆర్ట్సు అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాలుగా పనిచేస్తూ వున్నారు.

పందలపాక స్పిన్నింగ్ మిల్లు కార్మికుల పోరాటం

మిల్లు ప్రభుత్వ స్వాధీనానికై రిలే నిరసన ప్రారంభం; వెయ్యిమందితో బ్రహ్మాండమైన వూరేగింపు

(విశాలాంధ్ర విలేకరి)

పందలపాక, జులై 28

తూర్పు గోదావరి జిల్లా పందలపాకలో వి రామచంద్ర స్పిన్నింగ్ మిల్లును వెంటనే ఆమె పెంచి, ప్రభుత్వమే స్వాధీనపర్చుకొని నడపాలనికోరుతూ మొన్నటి నుండి ఆ మిల్లు కార్మికులు రిలే నిరాహారదీక్షలు ప్రారంభించారు.

ఈ పోరాటం ప్రారంభంలో వెయ్యి మంది బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శులు శ్రీ గొల్లపాటి బాబూరావు నాయకత్వం వహించారు

ప్రదర్శనానంతరం తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పెనపాటి వెంకట్రావు నిరాహారదీక్ష శిబిరాన్ని ప్రారంభిస్తూ 10 సంవత్సరాలుగా యజమానుల మధ్య కలతలవల్ల యీ మిల్లు మూతపడిన కార్మికుల తెంకటి కష్ట నష్టాలకు గురవుతున్నారో కమ్యూనిస్టు పార్టీకి తెలుసని ఈ మిల్లును తెరిపించుకోవడానికు కార్మికులు ప్రారంభించిన యీ పోరాటం విజయవంత మయ్యేందుకు అన్ని విధాలా తోడ్పడుతుందని, అలాగే గ్రామాల్లో రైతాంగం అందరందరలుకూడా యీ పోరాటాని కుంటాయని ఐక్యతతో విజయం సాధించాలని అన్నారు.

తొలిరోజు నిరాహార దీక్షలో యూనియన్ కార్యదర్శి శ్రీ సజ్జా వెంకటరెడ్డి సత్తి వెంకటరెడ్డి సత్తిరామయ్య, లకమనరోపరాజు పడాల గవిరాజు పాల్గొన్నారు

రెండవరోజు అందాడు సూరకాలమ్మ, పంజారు పైడమ్మ, కాకినూకాలమ్మ, యాగంపు అప్పమ్మ కొడ్డి అప్పయమ్మలతో మహిళా దళం పాల్గొన్నది గ్రామ సర్పంచ్ శ్రీ వడాల రామారెడ్డి యీ నిరాహారదీక్ష ప్రతు అను సామర్థించి ఈ పోరాటం విజయవంత మయ్యేందుకు ఐక్యంగా నిలబడాలని, ఉద్బోధించి, తమ తోడ్పాటును ప్రకటించారు.

ఈ ఏడు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రు. 18 కోట్ల రుణాలు

గుంటూరు, జులై 28

గత సంవత్సరం రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రు. 15 కోట్లు స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ రుణ సహాయం చేసిందని ఈ సంవత్సరం రు 18 కోట్లు రుణాలివ్వ తలపెట్టిందని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శంకర గురుస్వామి జనరల్ మేనేజర్ శ్రీ రమేష్ జెల్ల మొన్న గుంటూరుకు వచ్చిన సందర్భంగా పత్రికాప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

గత సంవత్సరం కార్పొరేషన్ రు. 135 లక్షలు లాభాలు సంపాదించాయి. స్థానిక వనరుల ఆధారంగా నిర్మించే పరిశ్రమల స్థాపనకు ఆర్థిక సహాయంకొరకు పెట్టుకున్న దరఖాస్తులను పరిశీలిస్తామన్నారు. గుంటూరు పరిసరాలు, ఆ పరిసర ప్రాంతాలలో 25 దరఖాస్తులకు రు 40 లక్షల సహాయం చేసేందుకు నిర్ణయించామని, మరో 75 దరఖాస్తులు 1 2 రోజుల్లో పరిశీలిస్తామని చెప్పారు పంపు దరఖాస్తులు వచ్చాయని వీటిలో 70 లేక 80 దరఖాస్తులకు సహాయం చేయ్యాలని తలపెట్టామని ఇందుకు రు. 70లక్షలు అవసరమవుతుందనిచెప్పారు

పేదమానవునికి తిమోపిన్ తీయుట, అధికపంటల దిగుబడికి అవసరమైన క్రాప్ హార్మోన్ను తయారు చేసే గ్రామీణ ప్రాంత పథకాలకు ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని అభివృద్ధి ప్రాంతాల్లో 11 శాతం, అభివృద్ధి చెందుతూవున్న ప్రాంతాల్లో యిచ్చే రుణాలపై 9 శాతం వడ్డీని కార్పొరేషన్ వసూలు చేస్తుంటున్నారు

హైదరాబాద్‌లో ఆప్టికల్ పరికరాల పరిశ్రమకు రు 75 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అదు సూక్ష్మాల వనరుల క్రింద 10 లేక 15 వేల మంది ప్రజలున్న గ్రామాల్లో బేకరీ, వడ్రంగంలాంటి పరిశ్రమల స్థాపనకు రుణసహాయం చేసే విన్నట్టు మొత్తాల పథకాలకు ప్రాధాన్యమిస్తామని చెప్పారు.

గుంటూరుజిల్లాలో శ్రీ రాజశేఖరరెడ్డి పర్యటన

గుంటూరు, జులై 27

భారత కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీ నీలం రాజశేఖరరెడ్డి ఆగస్టు 3 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు గుంటూరు జిల్లాలో క్రింది విధంగా పర్యటిస్తారు

3 8 77 చిలకలూరిపేట
4 8 77 నర్సరావుపేట
5 8 77 మంగళగిరి
6 8 77 తెనాలి
7.8 77 గుంటూరు

పై అన్ని కార్యక్రమాలలో పార్టీ సభ్యులు సానుభూతిపరుల జనరల్‌బాడీ సమావేశాలలో, శ్రీ రాజశేఖరరెడ్డి ప్రసంగిస్తారు (వి వి.)

సభలు-సమావేశాలు

తూర్పుగోదావరిజిల్లా కమ్యూనిస్టుసమితి సమావేశం ఆగస్టు 1 2 తేదీలలో రాజమండ్రిలో జరుగుతుంది

* * *

గుంటూరుజిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో యీ నెల 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమవుతుంది. 30 వ తేదీ కార్యవర్గం సమావేశమవుతుంది.

* * *

దివిసీలాలూకా మార్క్సిస్టు ఎడ్యుకేషన్ సొసైటి ఆధ్వర్యాన చల్లపల్లి అమర్ భవన్‌లో యీనెల 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు "భారత స్వాతంత్ర్య పోరాటం పై మార్క్స్" అనే అంశంపై శ్రీ వరకాల పట్టాభిరామారావు ప్రసంగిస్తారు

* * *

తూర్పుగోదావరిజిల్లా విద్యార్థి ఫెడరేషన్ ముఖ్య కార్యకర్తల సమావేశం యీనెల 31 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు రాజమండ్రి కమ్యూనిస్టుపార్టీ ఆఫీసు మినర్వా టాకీసుదగ్గర) లో జరుగుతుంది.

ఆగస్టు 10 న త్రిపుర అసెంబ్లీ సమావేశం

అగర్తలా, జులై

ఆగస్టు 10 వ తేదీన శాసనసభ సమావేశాన్ని ఎన్నాలు చేయవలసిందిగా త్రిపుర 60 సభ్యుల నూతనమంత్రివర్గం గవర్నర్ కుసమర్పించినట్లు తెలిసింది

మొదటి మంత్రివర్గ సమావేశానంతరం ముఖ్యమంత్రి శ్రీ రాధికారంజన్ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ జులై 25 వ తేదీన గత మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలు చెల్లవన్నారు.

నందిగామ డి॥ మునసబు కోర్టులో
Os 331/1976

వాది; Central Bank of India
కంచర్లవర్గ

2 వ ప్రతివాది; ఆర్ కం సుబ్బారావు.

పై దావాలో 2 వ ప్రతివాదికి దావా నోటీసు నిమిత్తం ది 10 8 77 తేదీ పేరిట 2 వ ప్రతివాదికి గల ఆడ్రెసుతో దావా రోజు ఉదయం గం॥ 10 30 లకు హాజరయి మనవి చేసుకోవి మొదలు పరోక్ష సందు తీర్మానించెదను

డి. రాధాకృష్ణమూర్తి,
వాది తరపు అడ్వొకేటు,
విజయవాడ 26 7 1977.

దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూముల సాగుదార్లకు పట్టాలు : ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి

హైదరాబాదు జులై 27

ఈ నెల 22 నుండి 25 వరకు ఇక్కడ జరిగిన ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి సమావేశం రాష్ట్రంలోని దేవాదాయ, ధర్మాదాయ, వక్ఫ్ భూముల సాగుదార్ల సమస్యలపై దిగువ తీర్మానాన్ని ఆమోదించింది :

రాష్ట్ర వ్యాప్తంగా వున్న దేవాలయ వక్ఫ్ భూముల కౌలుదారులు సమస్యలు కలవరపరచేస్తూ వున్నాయి. ఈ సంస్థలకు చెందిన భూములు సుమారు 4 65 633 ఎకరాలున్నాయి ఇందులో హిందూమత సంస్థలకు 3 42 272 ఎకరాలు ముస్లిం వక్ఫ్ సంస్థలకు 1 23 61 ఎకరాలు వున్నాయి

ఈ రెండు రకాల సంస్థల కిందవున్న భూముల కౌలుదార్ల సంఖ్య దాదాపు 60,70 వేల మధ్య వుంటుంది

ఎక్కువ దేవాదాయ భూములలో చిన్న చుద్రతతి రైతులు కౌలుదారులు కొన్ని ప్రాంతాలలో భూస్వాములు కూడా కౌలుదారులుగా వున్నారు

దేవాలయాల ట్రస్టీలు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, అరు సంవత్సరాల కొకసారి ఈ భూములను వేలంపాటలో పంచుతుంటారు అయితే దేవాదాయ చట్టంలోని నిబంధన ను పుల్లంపించి దేవాదాయ శాఖ అదే శాఖ మీద వేలంపాటలు జరుగుతుంది

భూములు పశ్చిమ గోదావరి జిల్లాలో కౌలు ఎంచుకు ఎకరానికి 25 బస్తాలధాన్యం దీనితోపాటు రెండవ వంటకు ధాన్యమైతే నాలుగునుండి ఆరు బస్తాలు చొరకు అయితే రు 500 వేయవలసి అయితే 4 బస్తాలు కౌలు దేవాదాయ, వక్ఫ్ భూములు అధికారులు సాగు చేస్తున్న కౌలుదారులను పూర్తిగా దోచుకొంటున్నారు

బస్తీలో కమ్యూనిస్టు దేవాదాయశాఖ దోపిడీ ఎలా వుందంటే పరదలు కడుపు, చీరల వంటి ప్రకృతి వైపరీత్యాలవల్ల దాన్లగా గుర్తించి జాబితాలను తయారు చేయాలి ఈ జాబితాను ఈ కౌలుదార్ల పరిధిపున్న జిల్లా స్థాయి కమిటీలు పరిశీలించాలి

2 పైన తెలిపిన విధంగా ఈ కౌలుదారు పెట్టిందాల్సిన బకాయిలను తక్షణం రద్దుచేసి వాటికి సంబంధించిన కోర్టు డిక్రీలను ఉపసంహరించుకోవాలి

3 భూమిని సాగు చేస్తున్న కౌలుదార్లకు స్వంత భూమిని కూడా కలుపుకొని మాగాణి అయితే 5 ఎకరాలు, మెట్ట అయితే 10 ఎకరాలు తక్కువ వారికు కేటాయించాలి. దీనిని సులభతర వాయిదాలలో వసూలు చేసుకోవాలి ఈ కౌలుదార్ల కుటుంబంలోని మేజర్లకు 1976 భూగరిష్ఠ పరిమితి చట్టం విధించరాదు వర్తింప జేయవద్దు

4 పైన పేర్కొన్న పరిమితికి మించి వుంటే స్వాధీనం చేసుకున్న భూమిని స్వంత భూమి లేని వ్యవసాయ కార్మికులకు యివ్వడానికి వీలుగా పట్టాలను యివ్వాలి

5 ఇదే నిబంధనలను వక్ఫ్ భూముల కౌలుదార్లకు కూడా వర్తింప జేయాలి.

అధిక ధరల వ్యతిరేక ఆందోళనకు మునిసిపల్ కార్మికుల సమాయత్తం

మునిసిపల్ అండ్ పంచాయతీ వర్కర్స్ ఫెడరేషన్ పిలుపు

(విశాలాంధ్ర విలేకరి)

గుంటూరు, జులై 28

రోజు రోజుకు పెరగబోతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించుటకు జరుగనున్న ఆందోళనలో మున్సిపల్ కార్మికులు భాగస్వాములు కావాలని రెండు రోజులపాటు గుంటూరులో జరిగిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ పంచాయతీ వర్కర్సు ఫెడరేషన్ కార్యవర్గ విస్తృత సమావేశం పిలుపు నిచ్చింది

ఈ సమావేశం ఈ నెల 17 18 తేదీలలో గుంటూరులో శ్రీ తుపాకుల ఏంహాతలో అధ్యక్షతను జరిగింది

సమావేశానికి అనంతపురం జాడివతి హిందూపురం తర్నూలు నంద్యాల కడప, ప్రొద్దుటూరు చిత్తూరు నెల్లూరు ఒంగోలు మార్కాపురం చీరాల నర్సరావుపేట, గుంటూరు, తెనాలి పొన్నూరు రేపల్లె గుడివాడ విజయవాడ, జాడేపల్లిగూడెం భీమవరం విడదవోలు పాలకొల్లు రాజమండ్రి పాడూరు కోట పిఠాపురం, తుని అనకాపల్లి కాకినాడ విజయనగరం మున్నగు వివిధ పట్టణాలనుంచి ఎంతో ఉత్సాహంతో ప్రతినిధులు వచ్చారు

శ్రీ కపర్ది ప్రారంభోపన్యాసం

ఏ పి టి యు సి ప్రధాన కార్యదర్శి శ్రీ యస్ వి యన్. కపర్ది సమావేశాన్ని ప్రారంభించుతూ మున్సిపల్ కార్మికులు రాష్ట్ర కార్మికోద్యమ చరిత్రలో మరొక చరిత్రను సృష్టించారని పేర్కొన్నారు

మున్సిపల్ అండ్ పంచాయతీ వర్కర్సు, ఫెడరేషన్ మున్సిపల్ కార్మికుల హక్కుల కొరకు సాగించిన పోరాటంలో ఏ ఐ టి యు కు చెందిన మున్సిపల్ కార్మికులు పోరాటం మధ్యలో కలసి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ సంఘటన అపూర్వమైనదని శ్రీ కపర్ది పేర్కొన్నారని సి. ఐ. టి. యు కార్మికులను అభినందించారు

కేంద్రంలో జనతా ప్రభుత్వం కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో వామపక్ష ప్రజాతంత్ర పార్టీల ప్రభుత్వాలు, మరికొన్ని రాష్ట్రాలలో ఇతర రాజకీయ పక్షాలూ అధికారంలో వున్నవని శ్రీ కపర్ది పేర్కొనిరెండు పార్టీల సిద్ధాంతం దేశంలో ఏర్పడకుండా దేశంలోని అతివాద పార్టీల మధ్య ఐక్యత చేయ అత్యవసరమని దానికి కార్మిక వర్గమే సాధించుటకు నాయకత్వం వహించాలని విజ్ఞప్తి చేశారు

ఎ పి టి. యు సి. పుపాధ్యక్షులు శ్రీ కనపర్తి నాగయ్య తన ప్రసంగంలో ఒకప్పుడు కమ్యూనిస్టు పార్టికి బలం మున్సిపల్ కార్మికులేనని పేర్కొని అత్యవసర పరిస్థితిని సైతం లెక్కచేయకుండా పోరాటంలో పాల్గొనటం మున్సిపల్ కార్మికుల పోరాట పటిమకు ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు.

సందేశం

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ పంచాయతీరాజ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్టు కమ్యూనిస్టు వాయకులు శ్రీ ఎ వి సుబ్బారావు మున్సిపల్ కార్మికులు ఇంతటి పోరాట విజయం సాధించినందుకు అభినందించుతూ వారికిరాయకత్వం వహించిన ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అండ్ పంచాయతీ వర్కర్సు ఫెడరేషన్‌ను అభినందించుతూ భవిష్యత్తులో కార్మికవర్గం జరుపు పోరాటాలకు ఇటువంటి ఐక్యతేదీకలు అత్యవసరమని పేర్కొన్నారు.

ఎ. పి టి యు పి కార్యదర్శి శ్రీ జి నూర్యం, గుంటూరు పట్టణ కార్మిక నాయకులు శ్రీ జి వి కృష్ణారావు, శ్రీ భజరంగ జూట్‌మిల్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం జె మోహన్‌రావు సందేశాలిస్తూ మున్సిపల్ కార్మికుల సాగించిన ఐక్యపోరాటం ఇతర కార్మికులకు ఆదర్శ ప్రాయమైనదని అన్నారు.

అనంతరం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. కోటేశ్వరరావు సమ్మె అనుభవాలు, సాధించిన విజయాలు వివరించుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జి వో లను రద్దు చేయవలసిందిగా వివరించారు.

తీర్మానములు

అత్యవసరపరిస్థితి విధించిన సమయంలోను, అంతకుపూర్వము నిర్బంధింపబడి, జైళ్ళల్లో వున్న సభ్యులైన కైదీల సందర్శి పేషరుతూ విడుదలచేయాలని, వర్షపు బెంగాలులో ఉరిశిక్ష విధింపబడిన మహిళపై మరణశిక్ష రద్దుచేయాలని, జూనియర్ డాక్టర్ల సమ్మెను బలపరుస్తూ ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని వారి కోర్కెలను పరిష్కరించాలని, చేనేత కార్మికులకు రిలే నిరాహారదీక్షలను బలపర్చుతూ నెల్లూరు స్పిన్నింగ్ మిల్లు కార్మికుల సమ్మెపోరాటానికి సంఘీభావం ప్రకటించుతూ తీర్మానాలను ఆమోదించింది

మంగళగిరిలో పైర్ల ఫ్యాక్టరీ నిర్మాణమునకు నన్నిధి చెప్పి రీతిలో కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ చేసిన ప్రకటనను ఖండించుతూ ప్రభుత్వం మంగళగిరిలో పైర్ల ఫ్యాక్టరీ నిర్మాణము సత్వరం ప్రారంభించాలని రిలాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పూర్వం వున్న పద్ధతిలోనే నిర్మించాలని కోరుతూ మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాంకు రుణాలు

మంత్రి శ్రీ రంగారెడ్డి వివరణ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు జులై 28

ప్రభుత్వ ఉద్యోగు లందరికీ విద్యా సంవత్సరం ప్రారంభంలో తమ తమ పిల్లలకు పుస్తకాలు, పీజులు తదితర ఖర్చుల నిమిత్తం అప్పులివ్వడానికి బ్యాంకులను అనుమతించినట్లు ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి చెప్పారు.

ఈ విద్యా సంవత్సరం నుండి ఆ విధమైన అప్పులు లభిస్తామని, ఆమేరకు ఉత్తర్వులు కూడా జారీ చేశామని శ్రీ మల్లు ఈశ్వరీబాయి మంత్రి జవాబిచ్చారు. ఈ విషయమై రాష్ట్ర మహిళా మండలి సిపార్సును ప్రభుత్వం అమోదించిందన్నారు

కసుమూరు సొసైటి

నెల్లూరుజిల్లా కసుమూరు యం. పి సి. సొసైటి అధ్యక్షులు శ్రీ వి వెంకటేశ్వర్లు విఏరు రూపాలతో సొసైటి డబ్బును దుర్వినియోగం చేసినా పర్యవేక్షణ కోవడంలో ప్రభుత్వం పలు కుటిలగల వ్యక్తులకు లొంగి పోయిందని సభలో పలువురు సభ్యులు విమర్శించారు

సొసైటి అధ్యక్షుడు చనిపోయిన వారి పేరుతో గ్రామంలో లేనివారి పేరుతో రుణాలు తీసుకున్నారని చెప్పుకొనను మార్చు చేశారని విచారణ చేసిన డి ఆర్ ఓ నివేదికలో వెల్లడైందని శ్రీ వెంకటరత్నం తెలియ చేశారు క్రిమినల్ కేసులు మాత్రమే కాకుండా వెంటనే అధ్యక్షుడిని అరెస్టు చెయ్యాలని కోరారు.

మంత్రి శ్రీ సుబ్బారావు సమాధానమిస్తూ నెల్లూరు కోర్టులో కేసు విచారణ జరుగుతూందని సొసైటిని సూపర్‌సీడ్ చేసినట్లు తెలియ చేశారు.

నిజాలపట్నం కృంగవరపుకోట తాలూకా పోంపురం బహుగ్రామ సహకార సంఘం రు 18 500 రాకీపడినట్లు శ్రీ సి శ్రీరామమూర్తికి సమాధానంగా మంత్రి తెలిపారు.

జంటనగరాలలో కొద్దులవారిని వేధిస్తున్న వైనం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 27

జంటనగరాలలోని కొన్ని వాడలలోకొందరు అనధికార శక్తులు తిరుగుతూ సూపర్‌బజారుల కొద్దులున్నవారికి తమ మామూలు రేషన్ కోటాతోపాటు అదనపు చక్కెర, మేలిరకం నిత్యం ఇస్తారని బెదిరిస్తూ ఇండ్లలోని వారిని రేషన్ కార్డు ను

గుత్త వాణిజ్య సంస్థల సూచనలను ప్రతిబింబిస్తున్న ఆర్థిక ప్రతిపాదనలు

ఆర్థిక బిలుపై చర్చలో పాల్గొంటూ రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణరాయ్ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, జులై 27

ఆర్థిక ప్రతిపాదనలు జనతా పార్టీ రూపొందించిన ఆర్థిక లక్ష్యాలను గాక, గుత్త వ్యాపార సంస్థల నూతనలను ప్రతిబింబిస్తున్నాయని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కల్యాణరాయ్ విమర్శించారు.

పన్ను ఎగవేతదారులపై దర్యాప్తును తగ్గించాయనడం దేనికి సూచన? గుత్త వాణిజ్య సంస్థలపై దాడులు చేయవలసిందిగానూ గుత్త వాణిజ్య సంస్థలను తెచ్చిన వద్దనీ, వారిలాంటి వారిని తెచ్చిన వద్దనీ, అదాయపు పన్ను అధికారులకు ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్ ఆదేశాలను జారీ చేశారని తెలిపారు.

ప్రభుత్వ, ప్రయివేటు రంగాల నడుమ సమానంగా వ్యవహరించవలసిందిగా ఆర్థిక మంత్రి ఒక సర్క్యులర్‌ను జారీ చేశారని తెలుపుతూ, ప్రభుత్వ రంగానికి విధేయం చేసేందుకు ఈ సర్క్యులర్ ఉద్దేశించబడిందని ఆయన అన్నారు.

ఆర్థిక బిల్లుపై చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.

ఉత్పాదక శక్తిని తగినంతగా వినియోగించుకోవటంలో విఫలమయిన, ప్రావిడెంటు నందు నిర్బంధ పొదుపు పథకం మొత్తానికి దుర్వినియోగ పరచిన ప్రయివేటు రంగానికి ప్రభుత్వ రంగంతో సమానంగా ఎలా పరిగణిస్తారనియన్నప్రశ్నించారు.

ప్రస్తుత ఆర్థిక వ్యవస్థలో లోపాలకు శ్రీ పటేల్ కారణం కాదని, మాజీ ఆర్థిక మంత్రులే ముఖ్యమైన్నారు. ప్రధానాధ్యక్ష వహించాల్సి వుంటుందని ఆయన పేర్కొన్నారు.

అయితే గుత్త వాణిజ్య సంస్థలను ప్రోత్సహించే విధానాన్ని జనతాపార్టీ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. దారిద్ర్యం, నిరుద్యోగం వంటి సమస్యలను పరిష్కరించడంలో అడ్డంకి నివసుమవుతుంది. అత్యవసర పరిస్థితి కాలంలో గుత్త వాణిజ్య సంస్థలు ప్రకటించిన లాభాల్లో లేఆఫ్‌లు, మూసివేతలు ఎంతో కొనసాగుతూనే వున్నాయని ఆయన అన్నారు.

1974, 75 సంవత్సరాలలో రాజ్యసభలో ప్రస్తుతం జనతా పార్టీ అధ్యక్షులైన శ్రీ చంద్రశేఖర్ చేసిన ప్రసంగాన్ని ప్రస్తావించి శ్రీ చంద్రశేఖర్ మాదించిన సాహసోపేతమయిన ప్రగతిశీల తర్కాలలో ఒక్కదాన్నయినా బడ్జెట్ ప్రతిపాదిస్తున్నదా అని కమ్యూనిస్టు సభ్యులు ఆర్థిక మంత్రిని ప్రశ్నించారు.

జాతీయకరణ సౌభాగ్యానికి మార్గం కాదు

తర్కలో లోక్యం చేసుకుంటూ ఉక్కు శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్, సౌభాగ్యానికి జాతీయకరణ మార్గం కాదని అన్నారు.

జాతీయకరణవల్ల యూజమాన్యం చేయడం జరుగుతుందన్నారు.

75 గుత్త కుటుంబాల ఆస్తులు జాతీయంచేయాలి

లోక్‌సభలో శ్రీ చంద్రప్పన్ డిమాండ్

న్యూఢిల్లీ, జులై 27

దేశంలో 75 గుత్త కుటుంబాల వెన్నెముకను విరగగొట్టి జాతి ప్రయోజనాలకు దృష్ట్యా వాటి ఆస్తులను జాతీయంచేయాలని నేడు లోక్‌సభలో కమ్యూనిస్టు సభ్యులు శ్రీ పి. కె. చంద్రప్పన్ డిమాండ్ చేశారు.

నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని కోరుతూ తాను ప్రవేశపెట్టిన అనధికార తీర్మానంపై చర్చలో పాల్గొంటూ ఆయన పై విధంగా అన్నారు.

తీవ్రస్థాయికి చేరుకున్న నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని, సమస్య పరిష్కారానికి తక్షణ స్వభావంగల చర్యలను ప్రభుత్వం చేపట్టాలని శ్రీ చంద్రప్పన్ తన తీర్మానంలో కోరారు.

పనిచేసే హక్కును రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుగా చేర్చాలని కోరుతూ మార్క్సిస్టు సభ్యులు శ్రీ జోతిర్మయిబసు మరో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఆయన మాట్లాడుతూ, ఆర్థికరంగంలో 3½ గంటలపాటు చర్చ జరిగింది.

శ్రీ చంద్రప్పన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ నిరుద్యోగ సమస్యను పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు దేశంలో తగిన వనరులు లేవన్న వాదన అసత్యమని ఆరోపించారు.

75 గుత్తకుటుంబాలవెన్నెముకను ప్రభుత్వం విరగగొట్టాలి. జాతి ప్రయోజనాల కోసం వాటి ఆస్తులను జాతీయంచేయాలి. విదేశీ రుణాలు చెల్లించేందుకు మారుబోరియం ప్రకటించాలి. నల్లధనం, స్మగ్లింగ్ వంటి పోటీ ఆర్థిక వ్యవస్థను అరికట్టాలి. గుత్త సంస్థలనుండి పన్ను బకాయిలను వసూలు చేసేందుకు కృత నిశ్చయంతో వ్యవహరించాలి. పారిశ్రామిక రంగంలో విడుపయోగంగా వున్న ఉత్పాదక శక్తిని పూర్తిగా వినియోగించాలి. మౌలికమైన భూసంస్కరణలను అమలు జరిపి పేదలకు పంచాలి. మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహాన్ని ఇవ్వాలి అని ఆయన డిమాండ్ చేశారు.

జాతీయంగా ముఖ్యమైన భావించిన ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రణాళిక పెద్ద ఎత్తున సమీకరించాలని ఆయన ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఈ ప్రాజెక్టులలో పని చేసిన కార్మికులకు వస్తురూపములో వేతనాలను చెల్లించాలని ఆయన సూచించారు.

పని చేసే హక్కును ప్రాథమిక హక్కుగా మార్చాలని శ్రీ అశోక్‌రావ్ (ఎ. డి. యం. కె.) కోరారు.

ప్రాంతీయ అసమానతలను తొలగించాలని 5 కోట్లకు పైగా జనాభా గల తూర్పు యు. పి. ఉత్తర బీహార్ కరువుపీడిత ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్పి నిరుద్యోగ సమస్యను నివారించాలని శ్రీ డి. యన్ తివారి (జనతా) కోరారు.

గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేందుకు మరిన్ని ఇరిగేషన్ పథకాలను రూపొందించి అమలు పరచాలని శ్రీ మొహసిన్ [కాం] కోరారు.

విద్యా విధానాన్ని మార్పు చేయాలని, జనాభాను అరికట్టాలని కోరారు.

కాంగ్రెసుపార్టీ పాలనలో ప్రతి సంవత్సరం నిరుద్యోగులు రేటు పెరుగుతూ వచ్చిందని ఆరోపిస్తూ శ్రీ వేదవ్రత దాదువా (కాం) కాంగ్రెస్ ప్రభుత్వం మారినందున పరిస్థితిలో మార్పొచ్చిందని అన్నారు.

ఉపాధి పొదుపులను మరింతగా పెంపు చేసేందుకు భూసంస్కరణలను త్వరితగతిన అమలు పరచి మైనర్ ఇరిగేషన్ పనులను పెద్ద యెత్తున చేపట్టాలని శ్రీ మధులిమయే [ఇం] కోరారు.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి. అభివృద్ధి కార్యక్రమాలలో యువకులు పాల్గొనేలా చూడాలి. యీ ముఖ్యమైన ఆర్థిక సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు జాతీయ అభిప్రాయాన్ని సేకరించాలి అని ఆయన కోరారు.

చర్చలో శ్రీయుతులు బోయిశెట్టిభద్రయ్య [మా] బిజ్‌భూషణ్ తివారి. [ఇ] యమునా ప్రసాద్ శాస్త్రి [ఇ] కె. అర్కన్న (కాం) ఆర్. కె. అమిన్ [ఇ] తదితరులు పాల్గొన్నారు.

రామవరప్పాడులో కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి యింటిపై దాడి

16 మంది అరెస్టు

విజయవాడ, జులై 27

[illegible] కమ్యూనిస్టుపార్టీ [illegible] గారిశెట్టి బాబూరావు ఇంటిపై [illegible] సంఖ్యలో పోలీసులు [illegible] దాడి చేశారు.

[illegible] యింటిపై యీనెల 25వ [illegible] దాడి జరిగింది. దాదాపు 50 [illegible] పోలీసులు, గొడ్డళ్ళు, షోడాలతో వచ్చి యింటి తలుపులు [illegible] లోపలికి ప్రవేశించారని బాబూరావు [illegible] శ్రీమతి వెంకట రమణమ్మ [illegible] తెలిపారు.

[illegible] సుమారు 16 మందిని అరెస్టు చేశారు. [illegible] జ్యూడిషియల్ కస్టడీకి సంపారు. [illegible] తీసిన వారివద్ద నుండి రెండు కత్తులు [illegible] స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. దాడిని గమనించి బాబూరావు తప్పుకోగలిగారని తెలిపారు. [illegible] యస్.పి. శ్రీ కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో యిన్‌స్పెక్టర్ శ్రీ పోతారెడ్డి, ఎస్.ఐ, శ్రీ ఎం. వి. సుబ్బారావు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ లక్ష్మణస్వామి ఖండన

కంకిపాడు బ్లాక్ కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీపాశం లక్ష్మణస్వామి ఒక ప్రకటన చేస్తూ శ్రీ బాబూరావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.

శ్రీ బాబూరావు తన వ్యాపారం నష్టపోతే చేసుకొని, యింటికివచ్చి భోజనం చేస్తుండగా అదే గ్రామానికిచెందిన వారేగాక పరిణదల, పటమట గ్రామాలలోని రౌడీలు సమ్మత గంగాధరరావు, గాంధీ, నెహ్రూ నాయకత్వాన 50 మంది కత్తులు, బరిసెలు, కమనవరాడ్లతో దాడిచేశారని తెలిపారు. పేపర్లన్న తలుపులను పహరం వగుగొట్టి బాబుకు తిడుతూ లోపలికి ప్రవేశించారని, యీ విషయం గమనించిన శ్రీ బాబూరావు పెరటి వైపు నుండి తెప్పించుకున్నారని తెలిపారు. గూండాలు శ్రీ బాబూరావు భార్య శ్రీమతి వెంకట రమణమ్మను యింటిలో నుండి పరండాలోకిలాక్కొచ్చారని, మెడలో నున్న నల్లపూసల గొలుసును తెంచారని, ఇబుర్‌పైనున్న చేతి గడియారాన్ని తీసుకెళ్ళారని తెలిపారు.

గ్రామాలకు పక్క, దైవ శ్రీ చంద్రమౌళిపై యీ గూండాలే రామవరప్పాడు రింగురోడ్డు పద్దతి ఇమ్ములో నుండి లాగికొట్టారని, కోర్టుకు కేసు నడుస్తూందని తెలిపారు.

కొద్ది కాలం నుండి పై రౌడీలు కమ్యూనిస్టు కార్యకర్తలపై అకృత్యాలకు పాల్పడ్డారని, వీరంతా వంగవీటి రంగారావుకు చెందినవారని, అనేక కేసులలో ముద్దాయిలు అని తెలిపారు ఒక హత్య ప్రయత్నంకేసులో ముద్దాయిగావుండి కండిషనల్ బెయిల్‌పై వుండగా వుంటూ విజయవాడ వస్తూ పోతూ యిలాంటి గూండా తర్యలకు పూనుకున్నారన్నారు. గ్రామంలో ప్రజలు శాంతిగా వున్నారని ప్రభుత్వం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

పరక్కా సమస్యపై ఢాకాలో చర్చలు

కలకత్తా, జులై 27

పరస్పర సమస్యాత్మకం ప్రదర్శించి నట్లయితే పరక్కా వద్ద గంగానదీ జలాల పంపిణీపై భారత - బంగ్లాదేశాల మధ్య యిప్పటికి వున్న విభేదాలను తొలగించుకో వచ్చునని భారత్‌లో బంగ్లాదేశ్ రాయబారి కంహూ రహమాన్ విన్న యిక్కడ చెప్పారు.

గంగానదీ జలాల పంపిణీపై ఢాకాలో ఈనెల 28 నుండి రెండు దేశాల మధ్య తిరిగి ప్రారంభం కానున్న చర్చలలో పాల్గొనేందుకు రహమాన్ నేడు ఢాకా వెళ్ళనున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఒక అవగాహనకు యిచ్చుటకే ఒక రూపాన్నివ్వడం జరిగిందన్నారు.

చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జగత్ మెహతా నాయకత్వం వహిస్తారు. భారత ప్రతినిధి వర్గం రేపు ఢాకా చేరుకుంటుంది.

బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గానికి అధ్యక్షునికి పీటిపాడుడల వరద నిరోధాల సహాయదారు బి. ఎం. అబ్బాస్ నాయకత్వం వహిస్తారని బి. ఎస్. ఎస్. తెలిపింది.

పదేళ్ళలో ఆంధ్ర చరిత్రప్రచురణపూర్తి

మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

హైదరాబాదు, జులై 27

ఆంధ్ర చరిత్ర ప్రచురణకు సంబంధించి రాష్ట్ర పురావస్తు శాఖ రూపొందించిన పథకం పది సంవత్సరాలలో పూర్తి అవుతుందని పురావస్తు, సాంస్కృతిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ శాసన సభలో తెలియజేశారు.

శ్రీ మంథనిపాటి నాగిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా, ఆంధ్ర చరిత్రను 20 సంపుటాలలో ప్రచురించాలని, ఈ కార్యక్రమాన్ని అంతర్జాతీయ తెలుగు సంస్థకు అప్పగించినట్లు మంత్రి చెప్పారు.

పది సంవత్సరాలలో ఈ పథకం పూర్తి అవుతుందని సంస్థ రైజిస్ట్రార్ తెలియచేసినట్లు మంత్రి తెలిపారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజరుతో గుంటూరు బ్రాంచి నాయకుల చర్చలు

గుంటూరు, జులై 27

ఆర్. టి. సి. జనరల్ మేనేజరు శ్రీ ఆర్. ప్రభాకరరావు నిన్న గుంటూరు వచ్చిన సందర్భంలో ఆర్. టి. సి. ఎంప్లాయీస్ గుంటూరు బ్రాంచి నాయకులు ఆయనతో సంప్రదింపులు జరిపారు.

జూనియర్ స్కేలు అసిస్టెంట్ల వరకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు యివ్వాలని, కొరగా బాడు పాలుతితో పరిశీలిస్తామని చెప్పారు.

గుంటూరు రీజినల్ హెడ్ క్వార్టర్సులో [illegible] వెంట్లాయీస్‌కు హాస్టల్ నిర్మించాలని కోరగా ఆ సమస్యను 2 నెలల్లో పరిష్కరిస్తానని అన్నారు.

వర్కర్లకు పనకాలంలో యూనిఫారాలు అందజేసే విషయం. గుంటూరు స్టాండర్డ్ పైరింగు భవన నిర్మాణానికై నల్లని వర్కరు తీసుకుంటానని యూనియన్ నాయకులకు ఆయన హామీ యిచ్చారు.

నిరాహార దీక్షలో పాల్గొన్న సూపర్‌వైజర్లు

ఆర్. టి. సి. కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలో నేడు సూపర్ వైజర్లు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో శ్రీ బి. కొండలరావు [సీనియర్ ఇన్‌స్పెక్టర్] శ్రీ టి. పాపారావు [డిపో ఇన్‌స్పెక్టర్] శ్రీ టి. నరసింహారావు, శ్రీ యం. డి, మొహిద్దీన్ [ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు] శ్రీ జి. ఎం. ఎస్. పి. ప్రసాద్ [స్టోరు అసిస్టెంటు] వున్నారు.

ఏలూరులో

ఏలూరు ఆర్. టి. సి. డిపోవద్ద ఈ నెల 26 వ తేదీన కార్మికులు శ్రీ చిర్లర రామారావు నాయకత్వాన నిరాహారదీక్ష చేస్తున్నారు.

ఈ రోజు జరిగిన నిరాహారదీక్షలో శ్రీ పి. బేజ్జు నాయకత్వాన 5 గురు పాల్గొన్నారు. శ్రీ వై. వెంకటేశ్వర్లు దీక్షను ప్రారంభించారు. శ్రీ జి. మధ్యాంధర్‌రావు సమస్యలపై ప్రసంగించారు.

విజయవాడలో

ఆర్. టి. సి. [illegible] డిపోవద్ద నేడు రెండవరోజు కూడా రిలే నిరాహారదీక్షలు కొనసాగిస్తున్నారు ఈరోజు నరకలలో 16 మంది కార్మికులు పాల్గొన్నారు.

మచిలీపట్నంలో

ఈరోజు మచిలీపట్నంలో డిపో వద్ద ఆర్. టి. సి. కార్మికులు చేస్తున్న నిరాహార దీక్షలో 6 గురు పాల్గొన్నారు.

తెనాలిలో

తెనాలిలో నేడు ఆర్. టి. సి. కార్మికులు డిపోవద్ద నిరాహారదీక్ష జరిపారు.

నిన్న జరిగిన నిరాహారదీక్షను డిపో యూనియన్ కార్యదర్శి శ్రీ సి. హెచ్. సాంబిరెడ్డి ప్రారంభించారు. బడుగుగు కార్మికులు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

నిన్నటి దశంతోపాటు నేడు మరో ఆరుగురు కూడా ఈరోజు నిరాహారదీక్షలో పాల్గొన్నారు.

తర్నూలులో

కర్నూలులో ఆర్. టి. సి. కార్మికులు ఈ నెల 26 వ తేదీనుండి రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ నిరాహారదీక్షలు 30 వ తేదీవరకు కొనసాగిస్తారు.

బ్రాంచి చైర్మన్ శ్రీ లక్ష్మిరెడ్డి ఈ కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు.

ఈ నిరాహారదీక్షలో బ్రాంచి కార్యదర్శి పి. ఎ. అజీజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవం సందర్భంగా వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు పాల్గొని తమ మద్దతును ప్రకటించారు.

ప్రభుత్వ ప్రెస్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఇ. నరసింహుడు, ముచ్చి పట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ రామారావు, వైద్య ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ బాబు, బ్యాంకు ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ మహబూబ్, డిపో కార్యదర్శి శ్రీ మణి, టీచర్స్ గిల్డు కార్యదర్శి శ్రీ యస్. ఎ. సలాంఖాన్, బిర్లా వర్కర్స్ యూనియన్‌కు చెందిన శ్రీ హనీఫ్‌లు మాట్లాడారు.

కావలిలో

కావలిలో రెండవరోజు రిలే నిరాహారదీక్షలను ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధి శ్రీ ఏ.వి. సుబ్బారావు ఈ నిరాహారదీక్షలను ప్రారంభించారు.

స్థానిక అడ్వొకేట్ శ్రీ వి. వి. నరసింహారావు డిమాండ్లు సుబలపరుస్తూ మాట్లాడారు.

బాష్పవాయు ప్రయోగం

బెంగుళూరు, జులై 27

బెంగుళూరు రేసుకోర్సులో వైద్య పరిషత్తు కారణంతో "జాస్-ఇ జాన్" అనే గుర్రాన్ని ఉపసంహరించినందున కోపోద్రిక్తులయిన ప్రజలను చెదరగొట్టేందుకు నేడు పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

ప్రజలకనుకూలంగా ప్రభుత్వపాలనా యంత్రాంగం రూపకల్పనకు కృషి

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటన

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, జులై 27

ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగాన్ని ప్రజలకు అనుకూలంగా రూపొందించాలన్న అభిలాషతోనే తాము కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేటి శాసన సభలో వెల్లడించారు.

'గవర్నర్ మంత్రి మండలి జనరల్ ఎకనామిక్ సర్వీసెస్ సమీక్ష. ఎదాం. లెజిస్లేటర్ ఎన్నికలు. విద్యార్థులు రాష్ట్రాలకు వార్షిక బడ్జెట్‌లో కేటాయింపును కోరుతూ ప్రవేశపెట్టిన వద్దుతైన జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ వెంగళరావు పై విధంగా అన్నారు.

ఎన్నికలలో తమపార్టీ అధికారులను ఉపయోగించిందన్నవిషయంలో అసత్యమని ఆరోపిస్తూ రాష్ట్రపతి శ్రీ ఫఖరుద్దీన్ అలీ అహ్మద్ గారి సంతాపతీర్మానం సందర్భంగా ఈ రాష్ట్రంలో ఎన్నికలు విస్పష్టంగా జరిగాయని చేసిన ప్రకటనను వుటంకించారు.

మంత్రులు అస్తవ్యస్త ప్రకటనలు చేయడమే లోక్ పార్టీ లోక్ అయుక్త్ అనే కేంద్ర అమోదతి కొరకు ఎదురు చూస్తున్నామని ఆయన తెలియజేశారు.

కనీస అవసరాల మేరకు కొన్ని శాఖలను విడగొట్టి ప్రత్యేక ప్రణాళికలను ఏర్పరిచాలన్న శ్రీ శ్రీకృష్ణ సూచనకు జనతా పార్టీ సూచిస్తూ ప్రభుత్వం కూడా అదే అభిప్రాయ పడుతోంది. ఇటీవల కొత్తగా కొన్ని సెక్రటేరియట్‌లను ఏర్పరిచామని తెలిపారు.

శాసన సభ్యుల లేఖలకు లెటర్సు) క్రింది అధికారులు సంతకాలతో జవాబులు వస్తున్నాయన్న శ్రీ పి. వి. కె. రావు (ఇండి) అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఇతరమంత్రులు జిల్లాకలెక్టర్లుకూడా సంతకాలు చేసిన జవాబులు పంపుతున్నామన్నారు.

శ్రీ వంకాసత్యనారాయణ సిపిఐ మాట్లాడుతూజిల్లా కలెక్టర్లు సైక్లోస్టైల్ చేసి పెట్టిన జవాబులు పంపుతున్నారని, జవాబులు క్రింది అధికారులు సంతకాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రి అది తప్పు ఆ విషయం పరిశీలిస్తామన్నారు.

చినఓగిరాల ఘటనకు మార్క్సిస్టు పార్టీ ఖండన

విజయవాడ, జులై 29

గన్నవరం తాలూకాచినఓగిరాలగ్రామంలో జరిగిన భూమిసాగుచేసుకుంటున్న హరిజనులు గిరిజనులపై జరిగినదాడిని జిల్లా మార్క్సిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ అల్లూరి శ్రీకృష్ణారాయణ, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పుట్టగుంట సుబ్బారావు నేడు ఒక ప్రకటనలో ఖండించారు.

దాడికి గురైన కుటుంబాలవారికి తమ సానుభూతిని తెలిపారు.

"హరిజనులను టూమిసుండి తొలగించి, దాడి చేయడానికి గ్రామకాంగ్రెసు జనతాపార్టీలో వున్న భూస్వాములు కలసి కుట్ర పన్నారు. జనతా పార్టీలో వున్న బాధ్యులు. యువకులు యిలాంటి పర్యాలు జరగనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకొనాలని తమ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గ్రామంలో వున్న చిన్న రైతులు వ్యవసాయ కార్మికులు కలసివుండటానికి తగిన వాతావరణం తీసుకు రావడానికి కృషి చేయాలని ప్రభుత్వమిక బాధ్యతం దటికి, అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

సిక్కింలో ఎన్. జి. ఒ.ల సమ్మె

గాంగ్‌టక్, జులై 27

సిక్కింలో ఏడు వేల మందికి పైగా నాన్ గెజిటెడ్ ఉద్యోగులు నిన్నటి నుండి విరవధిక సమ్మెను ప్రారంభించడంలో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు కొన్ని విద్యా సంస్థలలో మామూలు కార్యక్రమాలకు అంతరాయం కలిగింది.

జీతాలు పెంచాలని, సర్వీసు వరసీదులను మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ సిక్కిం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏలుపు మేరకు ఈ సమ్మె జరుగుతుంది. జరక్కలా పరిష్కారం తర్వాత సిక్కింలో ప్రభుత్వోద్యోగులు సమ్మె చేయడం యిదే ప్రథమం.

జూనియర్ డాక్టర్లకు వైద్యోద్యోగులసంఘీభావం

విజయవాడ, జులై 27

జూనియర్ డాక్టర్ల సమ్మె పోరాటానికి సంఘీభావంగా విజయవాడ ప్రభుత్వ హాస్పిటల్ ఉద్యోగులు నిన్న ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనకు నాయకత్వం వహించిన యూనియన్ కార్యదర్శి శ్రీ వి. గురుమూర్తి, సహాయ కార్యదర్శి శ్రీమతి కె. రాజేశ్వరీనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు శ్రీ కె. సుధాకర్‌లు ప్రసంగించారు. జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని, వైద్యోద్యోగుల దీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గొల్లపూడివద్ద కారు ప్రమాదంలో ఒకరి మృతి

[విశాలాంధ్ర విలేకరి]

విజయవాడ, జులై 27

విజయవాడ - హైదరాబాద్ రోడ్డులో గొల్లపూడి వద్ద నిన్న జరిగిన కారు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మరణించాడు.

హైదరాబాద్ నుండి గుంటూరు వెళ్తున్న ఏబుడ కారు 50 సంవత్సరాల పోంపల్లి సుబ్బయ్యను ఢీకొని ప్రక్కన గోతిలో పడిపోయింది. సుబ్బయ్య అక్కడికక్కడే మరణించాడు. కారులో ఒకరు గాయపడ్డారు.

పట్టణ డి యస్.పి శ్రీ కె. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ శ్రీ శేషగిరిరావు దర్యాప్తు చేస్తున్నారు, డ్రైవరును అరెస్టు చేశారు.

రైతులకు ఉపయోగపడని తక్కావీ రుణాలు

నిబంధనలనుసవరించాలని శ్రీ దొడ్డా నారాయణరావు విజ్ఞప్తి

హుజూర్‌నగర్, జులై 28

రైతులకు మంజూరు చేసే తక్కావీ రుణాలకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నూతన ఉత్తర్వులు పరిణామంగా రైతులకు రుణాలు అందకా ఉపయోగపడలేవని, అందుచేత ఈ ఉత్తర్వులను సవరించాలని హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దొడ్డా నారాయణరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆయన ప్రకటనలో ఇంకా క్రింద వివరంగా వుంది.

పంచాయితీ సమితుల ద్వారా వ్యవసాయ శాఖ వారు రైతులకు మంజూరు చేసే తక్కావీ రుణాల విధానంలోని భూయిద్దంగా ఉంది. మంజూరు చేసిన రుణం మొత్తానికి సరిపోను రసాయనిక ఎరువులను ప్రభుత్వ వ్యవసాయ శాఖ నిల్వల ముందే కొనుగోలు చేయాలని కొత్తగా ప్రభుత్వం ఆదేశాలు యిచ్చింది. ప్రవేటు డీలర్ల వద్ద కొనుగోలు చేయటానికి వీలు లేదని తెలిపింది. గతంలో ప్రైవేటు డీలర్ల వద్ద కూడా కొనుగోలు చేయటానికి అనుమతియిచ్చేవారు. అయితే ప్రస్తుతం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం ప్రభుత్వ గిడ్డంగులలో అన్ని రకాల ఎరువులు అందుబాటులో వుంటేమనగా రైతులు ప్రయోజనంలేదు ప్రయివేటు డీలర్లవద్ద కొనుగోలు చేయటానికి వీలులేనందున రైతులకు రుణాలవల్ల ప్రయోజనం చేకూరడంలేదు.

నాగార్జునసాగరు ఆయకట్టు ప్రాంతంలో ప్రభుత్వ గోడౌనుల్లో రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు జూన్ నెల వచ్చే వరకే నిలవలు చేయవలసి వుండగా కాని అలా జరుగలేదు.

కోదాడు పంచాయితీ సమితి ప్రాంతానికి జూన్ 16, 17 తేదీలలో నాగార్జునసాగర్ నీరు వచ్చింది జూన్ 18 నుండి 21 వ తేదీలలో అత్యధిక భాగం రైతులు నారులు పోశారు.

సమితికి దాదాపు 8.9 లక్షలరూపాయల ఎరువుల కొరకు రైతులు తక్కావీ రుణాలను నిమిత్తం దరఖాస్తు పెట్టుకున్నారు. రుణాలు మంజూరు యిస్తున్నారు. కాని ఎరువులు లేవు రైతులు కావలసిన దిమ్మలో వేయవలసిన ఎరువుల ఎమ్ లేకపోగా తక్షణ అవసరం. కానియారియా తీసుకోండి లేక ఎందుకు వద్దకిరాని 15_15_15 తీసుకొమ్మంటున్నారు. 15_15_15 లు వాస్తవానికి పనికి రాదు.

దీర్ఘకాలిక పంటలకు మాత్రమే ఉపయోగం. సాగర్ ఏరియాలో డిపార్టుమెంటువారు ప్రదానంగా సిఫారసు చేసేఎరువు 14-35-14 23-28-మూడు పదిహేడులు 24-24-0 లేక డ్రై అమ్మోనియం సాల్పేటు కాగా అందులో ఏ ఒక్క ఎరువు గోడౌన్లో లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

కాలూకాలో సాగుచేసుకొనవచ్చినలోగా జాలు వాటిపోయింది. నారులు ముదిరిపోతున్నవి వేద్దామంటే ఎరువులు లేవు. అసలు తమ వద్ద నిలవలు లేనప్పుడు కనీసం కాంప్లెక్సు ఎరువుల పరకయినా ప్రయివేటుడీలర్ల దగ్గర కొనాలని వ్రాయడం ద్వారా ఉపయోగం కాగలదు, అందువలన వెంటనే ప్రభుత్వం విధానాన్ని మార్చవలసిన అవసరం లేదా అవసరమయినా మార్చాలి. లేదా అవసరమయిన ఎరువుల నిలవలను సకాలములో సమకూర్చవలసిన సమకూర్చాలని కోరుతున్నాను.

సహకార సంఘాల సభ్యులకు రుణాలకై విజ్ఞప్తి

నల్గొండజిల్లా కేంద్ర సహకార బ్యాంకు కోదాడ బ్రాంచి ప్రాంతంలో నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతంలోని సహకార సంఘాల సభ్యులైన రైతులకు వెంటనే రుణాలను మంజూరు చేయాలని శ్రీ నారాయణరావు మరో ప్రకటనలో విజ్ఞప్తిచేశారు.

ఈప్రాంతంలోఅనేకగ్రామాలకుసహకార సంఘాలు ఇంతవరకు మంజూరుచేయనందున పనివాళ్లు తమకూలీలను డబ్బులులేక రైతులు ఎంతో యిబ్బందులు పడుతున్నారు. ఇకా యీలా చెలి పోస్తే తిరిగి అప్పులిస్తామని చెప్పినందున, రైతులు అధిక వడ్డీలకు డబ్బు తెచ్చి బకాయిలు చెల్లించారు. అయితే వాటికి యింతవరకు రుణాలు మంజూరు కాలేదు.

ఇటీవల యీ ప్రాంతంలో మరో అందులేక ఆడవందల మందిని సభ్యులుగా చేర్పుజన్నారు. వారికి రుణాలు లభించే అవకాశం లేనట్లు తెలుస్తుంది, అందుచేత అధికారులు వెంటనే జోక్యం చేసుకుని రుణాలు మంజూరు చేయాలని ఆయన కోరారు.

కాకినాడ పట్టణ వినియోగదార్ల మండలి సమావేశం

కాకినాడ, జులై 28

కాకినాడ పట్టణ వినియోగదార్ల మండలి స్వారధ్య సమావేశం ఈనెల 17 వ తేదీన స్థానిక శ్రీ కళా వెంకట్రావు భవనంలో తూర్పుగోదావరిజిల్లా వినియోగ మండలి అధ్యక్షులు శ్రీ బుచ్చి కృష్ణంరాజు అధ్యక్షత వహించారు.

నిత్యావసర వస్తువుల ధరల నాటికి పెరుగుతున్న నిరాటంకం పట్ల సమావేశం తీవ్ర ఆందోళన వెలిబుచ్చుతూ ప్రభుత్వానికి విన్నవన తెలిపింది. నిత్యావసరవస్తువులను వినియోగదార్లకు చౌకధ

మందులఉత్పత్తిలో అక్రమచర్యలు

వైఖరిపై మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్

న్యూఢిల్లీ జులై 28

మందుల ఉత్పత్తికి సంబంధించిన అక్రమాలు విషయంలో చర్యలు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం వెనుకాడకోవని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మొన్న రాజ్యసభలో చెప్పారు

పాట్నా అస్పత్రిలో కల్తీ నాణ్యతలేని పెనిసిలిన్ ఉపయోగించడం వల్ల కొంత మంది రోగులు మరణించారన్న వార్తపై శ్రీ యం యం యస్ సిద్ధు ప్రశ్నకు సమాధానమిస్తూ గ్లూకోజ్ పెనిసిలిన్ ఎల్ పాట్నా అస్పత్రిలో ఎవరూ మరణించలేదని శ్రీ రాజ్‌నారాయణ్ చెప్పారు

నేపాల్ సూచన

"శాంతి మండలం"పై నేపాల్ సూచనను భారత్ అభ్యంతరాలు లేకుండా ఆమోదిస్తుందనివిదేశాంతమంత్రిశ్రీఎ బి వాజ్‌పాయ్ నిన్న లోక్‌సభలో చెప్పారు ఇటీవల ఖాట్మండులో తాను నేపాల్ నాయకులతో జరిపిన చర్చలలో నేపాల్ సూచన చర్చకు వచ్చిందని ఆయన చెప్పారు

వార్షిక అవసరాలపై భారత్ 48 వేల టన్నుల క్రిమినాశక మందులను ఉత్పత్తి చేసిందని, మరో 5 వేలటన్నులు దిగుమతి చేసుకొందని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్ ఎస్ బర్నాలా నిన్న రాజ్యసభలో చెప్పారు.

చీరల నిజారణకే గాక ఎలుకల నిర్మూలన పథకాలను కూడా కేంద్రం రాష్ట్రాలకు సహాయం చేస్తోందని మంత్రి చెప్పారు

కోళ్ళ ఎదుగుదల కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయడానికి నిర్మాణ కార్యక్రమాలను త్వరితం చేయడానికి తాను ప్రయత్నిస్తానని పెట్రోలియం మంత్రి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ నిన్న లోక్‌సభలో చెప్పారు

మారుతీ వ్యవహారాలపై సి. బి. ఐ విచారణ

మారుతీ లిమిటెడ్ వ్యవహారాలపై విచారణకు కమిషన్ను నియోగించేముందే సంస్థకు సంబంధించిన కొన్ని విషయాలపై మామూలు పద్ధతిలో కింద సి బి ఐ దర్యాప్తు జరుపుతుందని హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నిన్న లోక్‌సభలో చెప్పారు

అరబ్ దేశాలతో అమెరికా ఆయుధ వ్యాపారం

వాషింగ్టన్, జులై 28

సుడాన్‌కు రక్షణ ఆయుధాలు, ఈజిప్టుకు సైనిక సరఫరాలు చేయడానికి కార్టర్ పరిపాలనా యంత్రం సిద్ధంగా వుందని రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది

పోమారియాకు సైనిక సహాయం చేయడానికి ఇతర ప్రభుత్వంతో సహకరించడానికి అమెరికా సిద్ధంగా వున్నట్లు మొన్న వెల్లడైన తర్వాత ఈ నిర్ణయాలు ప్రకటించడ్డాయి

ఇతర అయుధాలతో పాటు ఈ జిప్టుకు సి 130 రవాణా విమానాలను సరఫరా చేసే విషయాన్ని కాంగ్రెసు పరిశీలిస్తోంది

2.5 కిలోల బరువు కోల్పోయిన డాక్టర్ రెడ్డి

వరంగల్, జులై 28

వరంగల్‌లో నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న డాక్టర్ మన్‌మోహన్ రెడ్డి నిన్న 3 వ రోజున 2 5 కిలోల బరువు తగ్గిపోయాడు

మానసికఆందోళన కలుపులో తివ్రతరం జరుగుతున్నదని డాక్టర్ రెడ్డి పేర్కొన్నాడు ఆయనకు గ్లూకోజ్ తదితర ద్రవ పదార్థాలు ఎక్కిస్తున్నారు

ఈ డాక్టర్ పరిస్థితి ప్రమాదంగా వున్న నప్పటికీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని యిక్కడ యం జి యం అస్పత్రిలోని జూనియర్ డాక్టర్లు ఖండించారు. (వి వి.)

ఎలూరులో వైద్య ఉద్యోగుల ప్రదర్శన

ఏలూరు జులై 28

ప్రభుత్వ అనుమతి ఎదురు ఈ నెల 22 వ తేదీన వైద్య ఉద్యోగులు ప్రదర్శన జరిపారు

అంతకుముందు శ్రీ కుంచే అప్పారావు అధ్యక్షతన సభ జరిగింది

సభలో జిల్లా ప్రాథమికోద్యోగ ఫెడరేషన్ వక్తల కార్యదర్శి శ్రీ డి నారాయణ మూర్తి ఏలూరు మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ జి కె మూర్తి కార్యదర్శి శ్రీ ఎస్ దుర్గారావు ప్రసంగించారు

ప్రదర్శనలో పాల్గొన్న ఉద్యోగులు మెడికల్ యూనియన్ హక్కులను పునరుద్ధరించాలని, అనిష్కృత రుసుమును వెంటనే సరిచేయాలని నినాదాలు ఇచ్చారు

రాయలసీమప్రాంతంపై శ్రీరాజారాం వ్యాఖ్యలురికార్డునుంచితొలగించాలి

శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జులై 28

ఈనెల 20 వ తేదీన శాసనమండలిలో విద్యుత్ శాఖపై చర్చకు జవాబిస్తూ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ రాజారాం రాయలసీమ ప్రజల మనోభావాలను గాయపరిచే విధంగా చేసిన వ్యాఖ్యలను రికార్డు నుంచి తొలగించాలని కమ్యూనిస్టుపక్ష నాయకులు శ్రీ వై వి కృష్ణారావు నేడు శాసనమండలిలో డిమాండ్ చేశారు

పోస్టింగ్ డెమోక్రటిక్ ఫ్రంట్ నాయకులు శ్రీ వి పి రామనాచారికూడా ఆ వ్యాఖ్యలను రికార్డునుండి తొలగించాలని కోరారు

ప్రశ్నోత్తరాల సమయం ముగిశాకనే శ్రీ వై వి కృష్ణారావు ఈ విషయాన్ని సభాధ్యక్షుని దృష్టికి తెచ్చారు తాను ఆరోజు ఆ సమయంలో సభాధ్యక్ష స్థానంలో లేనని శ్రీ కృష్ణారావు సభానాయకుడు శ్రీ కృష్ణమూర్తి న్యాయ చెప్పనని విన్నానని, పోస్టింగ్స్ చూసిన అనంతరం తగు చర్య తీసుకుంటానని అధ్యక్షులు శ్రీ వి వి తిరుపతి వెంకటసుబ్బయ్య చెప్పారు

శ్రీ కృష్ణారావు తాను రికార్డు నరిలీలించానన్నారు ఎద్యుత్ శాఖపై చర్చకు శ్రీ రాజారాం సమాధానం చెబుతుండగా నేను జోక్యం చేసుకొని అనంతపురం జిల్లాలో 60 లక్షలు, రాయలసీమ మొత్తంమీద 80 లక్షలవరకు రైతులపై విద్యుత్ బోర్డు అక్రమ పెనాల్టీలు వేసిన విషయం మంత్రి దృష్టికి తీసుకువచ్చాను విద్యుత్ కనెక్షన్లను తొలగించకుండా కొనసాగించి 5 6 నెలల తర్వాత దీనికనెక్షన్ చేస్తున్నట్లుగా లెక్కవేసి యూనిట్‌కు రూ పాయి చొప్పున పెనాల్టీ వేశారని మంత్రి దృష్టికి తీసుకువచ్చానని శ్రీ వై. వి. కృష్ణారావు చెప్పారు

ఈ సందర్భంలోమంత్రి అవసరంగా, తాను చేనేత మంత్రిగా వుండగా రిలేట్ దుర్వినియోగంలోను హరిజనులను విద్యుత్ బోర్డులో మీ రాయలసీమదే పరమ స్థానం అని వ్యాఖ్యానించి, రాయలసీమ ప్రజల మనస్సును గాయపరచారని ఆయన అన్నారు.

శ్రీకృష్ణమూర్తి న్యాయం ఈ అంశాన్ని రాజకీయం చేయవద్దని కోరుతున్నారు అన్నారు అ వ్యాఖ్యలు ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు సరాగా తీసుకున్నారు అధ్యక్షుడు సభలో మీరూ వున్నారు

శ్రీ వివర్తి : సభలో నేను లేను

శ్రీ నాయుడు : రాయలసీమ ప్రజల మనస్సును గాయపరచడం మంత్రి ఉద్దేశ్యం కాదు

శ్రీ రామనాచారి :- ఈ అంశం సభలో వచ్చింది సభలో వచ్చింది అది ఒక ప్రాంత ప్రజల మనస్సును గాయపరుస్తుంది ఆ వ్యాఖ్యలను రికార్డులనుండి తొలగించాలి

శ్రీ వివర్తి :- నేను ప్రొసీడింగ్స్ చూస్తాను

శ్రీ కె. ఎల్ మహేంద్ర: ఈవ్యాఖ్యలు చేసినందుకు మంత్రి విచారం వెలిబుచ్చారని రికార్డునుండి వాటిని తొలగించాలని కోరారు.

సి. పి. పి. నుండి ఎ. ఐ. సి. సి. కి 14 మంది ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 28

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీనుండి ఎ ఐ సి సి కి నిన్న ఎన్నికైన 14 మంది కేంద్ర మాజీ విదేశ వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ దినేష్ పాండ్‌కు 33 ఓట్లు అధిక సంఖ్యలో లభించాయి

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీనుండి ఎ ఐ సి సి కి 15 మందిని ఎన్నుకోవాల్సి వుండి గత మార్చి లోక్‌సభ ఎన్నికల అనంతరం ఒకరు తప్ప మిగిలిన పాత సభ్యులందరూ సభ్యత్వాన్ని కోల్పోయారు ఈ 14 స్థానాలకు 21 మంది పోటీపడ్డారు

ఎన్నికైనవారిలో శ్రీ పి పార్థసారథి [ఆంధ్రప్రదేశ్] శ్రీ గుణానంద్ ఠాకూర్ [బీహార్], శ్రీమతి అమర్‌జీత్ కౌర్ [పంజాబ్], శ్రీ యస్ పి చౌదరి [మధ్యప్రదేశ్], శ్రీ కె పి చెట్టి [పశ్చిమ బెంగాల్], శ్రీ దేవేంద్రనాథ్ ద్వివేది [యు పి], శ్రీ డి వి. శంకరగౌడ [కర్నాటక], శ్రీరామేశ్వర్ సింగ్ [బీహార్], షరీద్ అలీఖాన్ [పిల్లి] డాక్టర్ వి ఎ. సయ్యిద్ మహమ్మద్ [కేరళ] శ్రీ వి రాదయ్య [కర్నాటక] శ్రీ యస్ జగన్నాథ రెడ్డి [ఆంధ్రప్రదేశ్], శ్రీ వసంతరావ్ [మహారాష్ట్ర]లు వున్నారు.

సిమెంటు పంపిణీలో ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం

రాజ్యసభలో పరిశ్రమల మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 28

సిమెంటు పంపిణీలో అనేక అవకతవకలు జరగకుండేందుకుగాను స్టాకిస్టుల స్థాయిలో ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రులకు సూచించడం జరిగిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు రాజ్యసభలో తెలియచేశారు

ప్రశ్నోత్తరాల సమయంలో అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ తన్నుడు ప్రణాళిక, వంటివ్యవస్థ పటిష్టంగా సిమెంటు కొరత ఎదురవుతున్నదని ఆయన అన్నారు. దేశంలో అవసరాలను తీర్చేందుకుగాను సిమెంటు ఎగుమతులను కూడా జాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు.

రోజువారీ స్టాక్ పరిస్థితి, అభ్యర్థనలు తీరు తెలుసుకునేందుకుగాను స్టాకిస్టుల స్థాయిలో ప్రజాప్రతినిధులు పాల్గొనేటట్లు చూడాలని సిమెంటు పరిశ్రమ యాజమాన్యులకూ లేఖ రాశానని అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, దొంగ నిల్వలవంటి అవకతవకలు నిరోధించేగాను తాని తర్యలు సూచించానన్నారు.

విద్యుత్ కొరత కూడా సిమెంట్ ఉత్పత్తిని దెబ్బతీసినందున విద్యుత్ అవసరాలను తీర్చుటకేందుకు స్వంత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని కూడా సిమెంట్ పరిశ్రమకు సూచించడం జరిగిందన్నారు

కాంగ్రెసు సభ్యులు శ్రీ కె ఎ. థామస్, శ్రీ ఇబ్రహీంకలీలుతు శ్రీ యస్ కె భట్, జనతాసభ్యులు శ్రీ యస్ పి సాహీలకు సమాధానమిస్తూ సిమెంట్ బ్లాక్ మార్కెట్ జరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయని, అయితే ప్రభుత్వ దృష్టికి నిర్దిష్ట ఘటన ఏదీ తీసుకురాదగలేవన్నారు.

త్వరితగతిన నిర్మాణం పని జరుగుతున్నం

కాంగ్రెసు రాజకీయాల్లో అగ్రవర్ణాల ఆధిపత్య పునరుద్ధరణ యత్నం

కె. పి. సి. సి. అధ్యక్షుని మార్పుపై కాంగ్రెస్ ఎం.పి. వ్యాఖ్య

న్యూఢిల్లీ, జులై 28

కర్నాటక పదేశ్ కాంగ్రెసు అధ్యక్షునిగా శ్రీ కె హెచ్ పాటిల్ పునర్నియామకం కాంగ్రెసులో పార్టీ అధ్యక్షుడు శ్రీబ్రహ్మానంద రెడ్డి నాయకత్వాన్నున్న మితవాద శక్తులు పార్టీరాజకీయాలలో అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని పునరుద్ధరించనున్నారనడానికి సూచిక అని కర్నాటకకు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ. కె జాఫర్ నిన్న ఇక్కడి పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల పునర్నిర్మాణ ప్రయత్నం ఈ దశలో తీసుకున్న తర్య అని ఆయన అభిప్రాయ పడ్డారు.

రాష్ట్రపతి అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వంవిషయంలో కాంగ్రెసుపార్లమెంటరీపార్టీలోని బహుకొద్దిమందిఅభిప్రాయాన్నే తీసుకున్నారని ఆయన అన్నారు ఈ పదవికి హరిజనుని ఎంపిక చేయాలన్న సూచనకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తగు శ్రద్ధ చూపలేదన్నారు.

పెద్దూలు కులాలు తెగవల్ల సామాజికంగా వెనుకబడిన వారివల్ల, అర్థికంగా బలహీనవర్గాలవల్ల, భాషా, మతపరమైన అల్పసంఖ్యాక తరగతులవల్ల పాలకపక్షం పార్టీ, అలాగే కాంగ్రెసు అధిష్టానవర్గం విరంతరం అశ్రద్ధ చూపుతున్నాయని శ్రీ జాఫర్ షరీఫ్ పేర్కొంటూ, ఈ విషయాలను పరిశీలించడానికి ఎ. ఐ సి సి సమావేశపరచడానికి రిక్విజిషన్ నోటీసు ఇవ్వవలసిందిగా ఎ. ఐ. సి. సి సభ్యులకు విజ్ఞప్తి చేశాడు

కర్నాటక ముఖ్యమంత్రి విజ్ఞప్తి

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నుకోవడానికి కె. సి సి సి ప్రత్యేక సమావేశాన్ని పిలవాలని సభ్యులు యిచ్చిన రిక్విజిషన్ నోటీసును అర్థం చేసుకోవలసిందిగా కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ ఉర్సు కాంగ్రెసు అధిష్టాన వర్గానికి విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు అధిష్టానవర్గంచే సి. సి సి, అధ్యక్షులుగా నియమితులైన శ్రీ కె హెచ్ పాటిల్ కె. సి సి సి సమావేశాన్ని తక్షణం ఏర్పాటుచేయాలన్న కోర్కెను వెనువెంటనే ఆమోదించారన్న ఆశాభావాన్ని శ్రీ ఉర్స్ వ్యక్తంచేశారు

అటువంటి సమావేశంలో శ్రీ పాటిల్ ప్రజాస్వామ్యయుతంగా ఎన్నిక కాదలచుకుంటే అందుకు తమ సహకారం వుంటుందని, అయితే సహకారం అన్నది ద్విపక్ష మైనదని ఆయనన్నారు.

కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కాలవ్యవధి కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 27

పార్టీని అన్ని స్థాయిలో పునరుజ్జీవింపచేయడానికి కాంగ్రెసు ఒక కాలవ్యవధి ఎజండాన్ని రూపొందించింది

పార్టీ కేంద్ర కార్యాలయంనిర్వహించిన రూపొందించిన ఈ కార్యక్రమాన్ని కార్యవర్గం యిప్పటికే ఆమోదించింది అని ఎ ఐ సి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి వి రాజు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని యిప్పటినుండి అమలు చేయడం జరుగుతుంది.

పార్టీ ఎదుర్కొంటున్న మారిన పరిస్థితులను అధిగమించడానికి పని దక్షతను కార్యక్రమం రూపొందించబడింది. పునరుజ్జీవనం దిశగా ప్రజాస్వామీకరణ ఒక క్రమం అని ఆయన అన్నారు

దాదాపు అన్ని రాష్ట్రాలలో నూతన కమిటీలను ఎ ఐ సి సి నియమించడానికి వీలుగా పి సి సి ల కార్యవర్గాలు రాజీనామాలు చేశాయన్నారు.

అధిపత్యానికి పెనుగులాట

ప్రదేశ్ జిల్లా కాంగ్రెసు కమిటీలను పూర్తిగా పునర్వ్యవస్థీకరించాలన్న పార్టీ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డి నిర్ణయాన్ని నేడు ప్రకటించడంతో కాంగ్రెసులో అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని పునరుద్ధరించనున్నారనడానికి సూచిక అని కర్నాటకకు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ ఎ. కె జాఫర్ నిన్న ఇక్కడి పేర్కొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల పునర్నిర్మాణ ప్రయత్నం ఈ దశలో తీసుకున్న తర్య అని ఆయన అభిప్రాయ పడ్డారు.

రాష్ట్రపతి అభ్యర్థిగా శ్రీ సంజీవరెడ్డి అభ్యర్థిత్వంవిషయంలో కాంగ్రెసుపార్లమెంటరీపార్టీలోని బహుకొద్దిమందిఅభిప్రాయాన్నే తీసుకున్నారని ఆయన అన్నారు ఈ పదవికి హరిజనుని ఎంపిక చేయాలన్న సూచనకు శ్రీ బ్రహ్మానందరెడ్డి తగు శ్రద్ధ చూపలేదన్నారు.

పెద్దూలు కులాలు తెగవల్ల సామాజికంగా వెనుకబడిన వారివల్ల, అర్థికంగా బలహీనవర్గాలవల్ల, భాషా, మతపరమైన అల్పసంఖ్యాక తరగతులవల్ల పాలకపక్షం పార్టీ, అలాగే కాంగ్రెసు అధిష్టానవర్గం

గోదావరి బ్యారేజి ఎస్. ఇ. సస్పెన్షన్

హైదరాబాద్, జులై 28

గోదావరి బ్యారేజికి సరఫరా చేసిన సిమెంటు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్ళడంతో సంబంధమున్న ఒక సూపరింటెండింగ్ ఇంజనీర్‌ను సస్పెన్షన్‌లో వుంచినట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న శాసనసభలో చెప్పారు.

బడ్జెట్ సమావేశాలపై జరిగిన చర్చకు సమాధానమిచ్చే సందర్భంలో ఆయన ఈ విషయం చెప్పారు

సస్పెండ్ చేయబడిన ఎస్. ఇ. శ్రీ డి. వి. ఎస్ రాజుగా తెలియవచ్చింది.

సిమెంటు పంపిణీలో ప్రజాప్రతినిధులకు ప్రాతినిధ్యం

రాజ్యసభలో పరిశ్రమల మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జులై 28

సిమెంటు పంపిణీలో అనేక అవకతవకలు జరగకుండేందుకుగాను స్టాకిస్టుల స్థాయిలో ప్రజాప్రతినిధులకు స్థానం కల్పించవలసిందిగా ముఖ్యమంత్రులకు సూచించడం జరిగిందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు రాజ్యసభలో తెలియచేశారు

ప్రశ్నోత్తరాల సమయంలో అనేక అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ తన్నుడు ప్రణాళిక, వంటివ్యవస్థ పటిష్టంగా సిమెంటు కొరత ఎదురవుతున్నదని ఆయన అన్నారు. దేశంలో అవసరాలను తీర్చేందుకుగాను సిమెంటు ఎగుమతులను కూడా జాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నదని తెలిపారు.

రోజువారీ స్టాక్ పరిస్థితి, అభ్యర్థనలు తీరు తెలుసుకునేందుకుగాను స్టాకిస్టుల స్థాయిలో ప్రజాప్రతినిధులు పాల్గొనేటట్లు చూడాలని సిమెంటు పరిశ్రమ యాజమాన్యులకూ లేఖ రాశానని అన్నారు. బ్లాక్ మార్కెటింగ్, దొంగ నిల్వలవంటి అవకతవకలు నిరోధించేగాను తాని తర్యలు సూచించానన్నారు.

విద్యుత్ కొరత కూడా సిమెంట్ ఉత్పత్తిని దెబ్బతీసినందున విద్యుత్ అవసరాలను తీర్చుటకేందుకు స్వంత విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలని కూడా సిమెంట్ పరిశ్రమకు సూచించడం జరిగిందన్నారు

కాంగ్రెసు సభ్యులు శ్రీ కె ఎ. థామస్, శ్రీ ఇబ్రహీంకలీలుతు శ్రీ యస్ కె భట్, జనతాసభ్యులు శ్రీ యస్ పి సాహీలకు సమాధానమిస్తూ సిమెంట్ బ్లాక్ మార్కెట్ జరిగినట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయని, అయితే ప్రభుత్వ దృష్టికి నిర్దిష్ట ఘటన ఏదీ తీసుకురాదగలేవన్నారు.

త్వరితగతిన నిర్మాణం పని జరుగుతున్నం

నల్లగొండ తాలూకాలో తీవ్ర వర్షాభావం

పశుగ్రాసం దొరకని స్థితి

నల్లగొండ జులై 28

నల్లగొండ జిల్లాలో వర్షాభావం ఏర్పడటంతో పశుగ్రాసం అయిపోయి, పశువులను పంటలలో తక్కువ ధరలకు అమ్ముకొంటున్నారు

ప్రజలకు, పశువులకు త్రాగడానికికూడా నీటి కొరత తీవ్రంగా ఏర్పడింది

బావులవద్ద కత్తెర పరిచేయడం, ఇతర మెట్టపైర్లు పూర్తిగా ఎండిపోయాయి.

వేడిగా కుదవపెట్టిన వస్తువులపై వడ్డీ యాజమాన్యులు వివరితమైన వడ్డీలు వసూలు చేస్తున్నారు బ్యాంకులు కూడా దూస్యామ్య వర్గాలకే అప్పులు ఇస్తున్నాయి.

ఇది ఇలా వుండగా ప్రభుత్వంవారు బ్యాంకులద్వారా సమితులద్వారా ఎప్పుడో ఎరువులకు భావులపై డీకలకు ఇచ్చినరుణాలవసూలు చేస్తోందని మంత్రి అన్నారు సహాయం చేస్తోందని చెప్పారు

కోళ్ళ ఎదుగుదల కార్యక్రమాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేయడానికి నిర్మాణ కార్యక్రమాలను త్వరితం చేయడానికి తాను ప్రయత్నిస్తానని పెట్రోలియం మంత్రి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ నిన్న లోక్‌సభలో చెప్పారు

మారుతీ వ్యవహారాలపై సి. బి ఐ విచారణ

మారుతీ లిమిటెడ్ వ్యవహారాలపై విచారణకు కమిషన్ను నియోగించేముందే సంస్థకు సంబంధించిన కొన్ని విషయాలపై మామూలు పద్ధతిలో కింద సి బి ఐ దర్యాప్తు జరుపుతుందని హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నిన్న లోక్‌సభలో చెప్పారు

2.5 కిలోల బరువు కోల్పోయిన డాక్టర్ రెడ్డి

వరంగల్, జులై 28

వరంగల్‌లో నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్న డాక్టర్ మన్‌మోహన్ రెడ్డి నిన్న 3 వ రోజున 2 5 కిలోల బరువు తగ్గిపోయాడు

మానసికఆందోళన కలుపులో తివ్రతరం జరుగుతున్నదని డాక్టర్ రెడ్డి పేర్కొన్నాడు ఆయనకు గ్లూకోజ్ తదితర ద్రవ పదార్థాలు ఎక్కిస్తున్నారు

ఈ డాక్టర్ పరిస్థితి ప్రమాదంగా వున్న నప్పటికీ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని యిక్కడ యం జి యం అస్పత్రిలోని జూనియర్ డాక్టర్లు ఖండించారు. (వి వి.)

శ్రీమతి గాంధీపై కేసులుపెట్టి శిక్షించాలి

శ్రీ నంబూద్రిపాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ జులై 27

మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ ఆమె సహచరులు జరిపిన హింసకాండపై జనతా ప్రభుత్వం ఎటువంటి తదనటాయింపు, ఉపేక్షలతను ప్రదర్శించకుండా తక్షణం కేసులు పెట్టి విచారణ జరిపించాలని మార్క్సిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ నంబూద్రిపాద్ డిమాండ్ చేశారు

వాస్తవానికి వెలికి తీసేందుకు విచారణ కమిషన్‌లు అవసరమయినప్పటికి అత్యవసర పరిస్థితి ఎదిరించి, రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడం జరిగిందనే స్పష్టమయిన నేరంపై విచారణ కమిషన్‌లతో సమిత్తం లేకుండా శ్రీమతి గాంధీని, ఆమె సహచరులను శిక్షించాలని కోరారు

వి వి సి కి యిటీవల యిచ్చిన ఇండియాలో చెప్పిన అంశాలు, నాగపూరి పౌరులలో చేసిన ప్రసంగాలు శ్రీమతి గాంధీ తిరిగి రంగప్రవేశం చేయబోతున్నారనేందుకు స్పష్టమయిన ఆధారాలని నిన్న యిక్కడ పత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ నంబూద్రిపాద్ అన్నారు తాజాగా దక్షిణ కాలం తమ నాయకత్వంలో నిర్వహించిన నిరంకుశ అధికార వ్యవస్థను మొత్తంగా రంగప్రవేశం చేయించాలని శ్రీమతి గాంధీ భావిస్తున్నారని ఆయనన్నారు "ఈ పథకంలో ఆమె విజయవంతమైతే ప్రజలు తిరిగి పాత నిరంకుశ పాలన క్రిందికి వస్తారు అంతేగాక అంతకన్నా భయంకరమైన పాలనను చేస్తారు నియంతృత్వ పురుద్ధరణను ప్రతిఘటించాలని భావించే వారు అందులో వున్న ప్రమాదాన్ని గుర్తించాలి" అని కోరారు

ప్రజలపై జరిపిన భయంకరమైన నేరాలపై గాక చరిత్రలో జరిగిన చిన్న కారణంపై సంజయ్‌గాంధీ జిల్లాలవంటి వ్యక్తులపై దర్యాప్తు తీసుకోవడం జరుగుతుందని అయిన చెప్పారు

నక్సలైట్ల హత్యకు కారణమైన పెంగళరావు ప్రభుత్వాన్ని కొనసాగనివ్వడం పట్ల శ్రీ నంబూద్రిపాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు అలాగే రాజన్ కేసు విచారణకు సంబంధించి కేరళ ప్రభుత్వం సక్రమంగానే విచారణ జరిపిస్తున్నదంటూ హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్ చెప్పడంపట్ల కూడా ఆయనన్నారు విస్తృత దిగువలిర్య హణకు వధాన కారణభూతులైన మాజీ హోం మంత్రి ముఖ్యమంత్రి శ్రీ కరుణాకరన్‌పై కేసు పెట్టకుండా వదిలి వేయడం అ నేరాలపై క్రమంగా విచారణ జరిపించక పోవడం సరికాదన్నారు

జనతా ప్రభుత్వం తీసుకున్న యీ దర్యాలు మరికొన్ని యితర దర్యాలు శ్రీమతి గాంధీ ఎదురు దాడికి అవకాశం కలిగించాయి దేశంలో వివిధ ప్రాంతాలలో హరిజనులపై జరుగుతున్న దాడులు దీనిపై గట్టి దర్యాలు తీసుకోవడంలో కేంద్రంలోని వివిధ రాష్ట్రాలలో వున్న జనతా ప్రభుత్వాలు వైఫల్యం చెందడం శ్రీమతి గాంధీ దాడికి మంచి అవకాశాన్ని కలిపించాయి. రోజురోజుకున్న గిడుకున్న ఆర్థిక పరిస్థితికూడా ప్రతిపక్షంలో వున్న కాంగ్రెసుకు మంచి అవకాశాన్ని కలిపించింది.

అందువల్ల సకారంలో యీ విషయాన్ని గురించి శ్రీమతి గాంధీ. ఆమె సహచరులపైనే దర్యాలు తీసుకోవడంలో జనతా ప్రభుత్వం ఎటువంటి తదనటా యింపును ఉపేక్షిస్తే లాభదాయకం కాదు ఆందోళన కర స్థాయికి చేరుకున్న హరిజనులపై అత్యాచారాలకు స్వస్తి చెప్పేందుకు కూడా గట్టి దర్యలు తీసుకోవాలి

పెరుగుతున్న ధరలు నిరుద్యోగం వ్యవసాయ ఉత్పత్తుల ధరలు పడిపోవడం వాటిలో స్పష్టంగా కనిపిస్తున్న తీవ్రమైన ఆర్థిక పరిస్థితిని అదుపుచేసేందుకు జనతా ప్రభుత్వం గట్టి దర్యలు తీసుకోవాలి

భాషా వివాదం

హిందీయేతర ప్రాంత ప్రజలను నేరుగా చేరుకునే పంథాను పదిలపరిచేయాలి ఇటువంటి పంథాను కొంతమంది కేంద్ర మంత్రులు జనతాపార్టీ నాయకత్వాన గల కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి యీ మంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను అదుపులో పెట్టకపోతే హిందీయేతర ప్రాంతాల ప్రజలు పేరుపడిపోయిన తీవ్రమైనవరిణామాలకు దారి తీస్తుంది హిందీతో బాటు యితర భారతీయభాషలను కూడా సమానంగా చూడాలని పార్లమెంటులో అన్ని భాషలకు ఒకేరీతి తర్జుమా చేసే ఏర్పాట్లను చేయాలి ఇదంతా చేసే వరకు ఇంగ్లీషును లింకు భాషగా కొనసాగించాలి దేశంలోని కొన్ని ప్రాంతాలలో భాషా సమస్యపై ఉద్రేకాన్ని రెచ్చగొట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాల దృష్ట్యా యీ హెచ్చరిక చేయడం అవసరమైంది" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ విజ్ఞప్తికి తిరస్కృతి

హింసకు, ప్రజాశాంత సంఘటనలకు విమ్మడానికి ముందుకు రావలసిందిగా భారత కమ్యూనిస్టుపార్టీ చేసిన విజ్ఞప్తిని శ్రీ నంబూద్రిపాద్ తిరస్కరించారు

కమ్యూనిస్టుపార్టీ దృష్టిలో జనతా ప్రభుత్వం సంఘటనకు ఒక నిర్దిష్టమైన రాజకీయ అభిప్రాయం అంటే జనతా ప్రభుత్వం నుండి మార్క్సిస్టుపార్టీ తొలగింపులు చేసుకోవాలనేఅభిప్రాయంవున్నదని దానితో మేము అంగీకరించము అనిచెప్పారు

కాంగ్రెసు పార్టీకో కమ్యూనిస్టుపార్టీకో మాత్రమే ప్రజాస్వామ్య సంఘటనలు మార్క్సిస్టుపార్టీచేసేమన్యీలేదన్నారు.

కాంగ్రెస్ పునరుజ్జీవనానికి కాలవ్యవధి కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 27

పార్టీని అన్ని స్థాయిలో పునరుజ్జీవింపచేయడానికి కాంగ్రెసు ఒక కాలవ్యవధి ఎజండాన్ని రూపొందించింది

పార్టీ కేంద్ర కార్యాలయంనిర్వహించిన రూపొందించిన ఈ కార్యక్రమాన్ని కార్యవర్గం యిప్పటికే ఆమోదించిందని ఎ ఐ సి సి. ప్రధాన కార్యదర్శి శ్రీ వి వి రాజు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని యిప్పటినుండి అమలు చేయడం జరుగుతుంది.

పార్టీ ఎదుర్కొంటున్న మారిన పరిస్థితులను అధిగమించడానికి పని దక్షతను కార్యక్రమం రూపొందించబడింది. పునరుజ్జీవనం దిశగా ప్రజాస్వామీకరణ ఒక క్రమం అని ఆయన అన్నారు

దాదాపు అన్ని రాష్ట్రాలలో నూతన కమిటీలను ఎ ఐ సి సి నియమించడానికి వీలుగా పి సి సి ల కార్యవర్గాలు రాజీనామాలు చేశాయన్నారు.

అధిపత్యానికి పెనుగులాట

ప్రదేశ్ జిల్లా కాంగ్రెసు కమిటీలను పూర్తిగా పునర్వ

సాంస్కృతిక సంస్థల దరఖాస్తులకై విజ్ఞప్తి

హైదరాబాదు, జులై 27

1977–78 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధరాష్ట్ర కార్యక్రమాల్లో పాల్గొనడానికి జాతీయ, ప్రాంతీయ మంజూరుకు హైకోర్టు విద్యా డైరెక్టర్ సాంస్కృతిక అసోసియేషన్ల నుండి దరఖాస్తులు కోరుతున్నారు.

దరఖాస్తు చేసే ఎంస్థ సొసైటీనమోదు చట్టంకింద నమోదుఅయివుండాలి. కనీసం ఆ సంస్థ ఎస్టాబ్లిష్ అయి రెండు సంవత్సరాలైనా వుండాలి 5 సంవత్సరాలైతే మేలు అవుతుంది. అవి రాష్ట్ర అకాడెమీలలో ఒక దానిచే గుర్తింపబడి వుండాలి లేక అనుబంధింపబడి వుండాలి లేక అఖిలభారత సంస్థలుగా లేక రాష్ట్ర సంస్థలుగా పేరుపొంది వుండాలి.

ఐ. ఎన్. టి. యు. సి. భవిష్యత్తుపై నాయకత్వంలో విభేదాలు

న్యూఢిల్లీ, జులై 28

కాంగ్రెస్ "కాకస్"లో, యితరులతో సంబంధ సూత్రాలు, కాంగ్రెస్ పక్షంతో సంబంధం లేకుండా స్వతంత్ర సంస్థగా వుండాలనే వారి మధ్య ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఐ. ఎన్. టి. యు. సి.లో స్పష్టమైన విభజన వచ్చింది.

ఐ. ఎన్. టి. యు. సి. గత వర్కింగ్ కమిటీ సమావేశంలో ఈ విషయాన్ని తీవ్రంగా అసంపూర్తిగా చర్చించారు. నెహ్రూ జయంతి రోజున జరుగనున్న జనరల్ కౌన్సిల్ సమావేశంలో తరిగి యిది ప్రధాన దర్శనీయాంశంగా వుండవచ్చని భావించబడుతోంది.

ఈ సమస్యపై ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ వి. భరతి తెలివిగా యింతవరకు మౌనంగా వున్నారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ జి. రామానుజం మాత్రం సంస్థ స్వతంత్రంగా వుండాలన్న అభిప్రాయానికి అనుకూలంగా వున్నారు. ఐ. ఎన్. టి. యు. సి.లో జనతాపార్టీ అనుకూల శక్తులు కూడా వున్నాయన్న విషయాన్ని ప్రస్తావించడం అవసరం.

ఈ సమస్యపై ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధించబడిన పరిశ్రమల ఫెడరేషన్లు సర్వసమ్మతమైన అభిప్రాయాలను కలిగి వున్నాయని తెలుస్తోంది. ఉదాహరణకు మాజీ కేంద్ర మంత్రి శ్రీ ఎ. పి. శర్మ నాయకత్వంగల నేషనల్ ఫెడరేషన్ లక్ రైల్వేమెన్ - కాంగ్రెసు విభాగం ఐ. ఎన్. టి. యు. సి కొనసాగాలని భావిస్తుంది. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లోని ఎక్కువ ఐ. ఎన్. టి. యు. సి. శాఖలు యిదే అభిప్రాయాన్ని కలిగివున్నాయి.

మరో వైపు ఐ. ఎన్. టి. యు. సి. కి అనుబంధించబడిన సిమెంట్, గని, లోహ కార్మికుల ఫెడరేషన్‌లు కాంగ్రెసుతో ఐ. ఎన్. టి. యు. సి. సంబంధాలు కొనసాగడంపట్ల ఆందోళన వ్యక్తం చేశాయి. అస్సాంలో ఐ. ఎన్. టి. యు. సి. లో ముఖ్యమైన విభాగం, పశ్చిమ బెంగాల్ యితర రాష్ట్రాలలోని కొన్ని వర్గాలు ఈ అభిప్రాయంతో వున్నాయి.

అనేక క్లిష్టమైన విషయ సమీక్షలపై ఈ రెండు గ్రూపులలో చివరికి కూడా ఐ. ఎన్. టి. యు. సి. ని విడిచి పోవాలన్న వుద్దేశాలులేవు. ఐ. ఎన్. టి. యు. సి. రాజకీయ వైఖరికి సంబంధించిన ఈ వివాదం వచ్చే జనరల్ కౌన్సిల్ సమావేశంలో తీవ్రరూపం దరించవచ్చు. మామూలుగా నూతన నాయకత్వాన్ని ఎన్నుకొనే జాతీయ మహాసభ సమయంలో శ్రీ భరతి, శ్రీ రామానుజంలు ఈ వివాదానికి బలి కావచ్చునని కొన్ని ఐ. ఎన్. టి. యు. సి. వర్గాలు తెలియచున్నాయి.

జూలై లో జెనీవాలో జరిగిన అంతర్జాతీయ కార్మిక సంస్థ సమావేశానికి భారత ప్రతినిధి వర్గంలో ఐ. ఎం. ఎస్. సు కూడా చేర్చడానికి అనుమతించడంలో ఐ. ఎన్. టి. యు. సి. "ప్రభుత్వ వత్తిడికి లొంగి ప్రోత్సహించడం" వల్ల ఐ. ఎన్. టి. యు. సి. నాయకత్వంలోని ఎక్కువమంది అగ్రనాయకులు వ్యక్తం చేశారు.

ప్రభుత్వం పంపించిన ప్రతినిధుల బృందం ప్రతినిధి వర్గంగా చేర్చడానికి అనుమతించడంవల్ల నాయకత్వాన్ని వ్యక్తపరుస్తూ ఐ. ఎన్. టి. యు. సి. కి చెందిన శ్రీ కాలి ముఖర్జీ, శ్రీ ఎ. పి. శర్మ తీవ్రంగా విమర్శించారు.

అలాంటి భారత కార్మిక ప్రతినిధి వర్గ స్వరూపం భారత కార్మికోద్యమం ప్రస్తుత స్వభావానికి ఐ. ఎన్. టి. యు. సి. ప్రాధాన్యతను పొందిన లేదని వారు పేర్కొన్నారు.

(ఐ. పి. ఎం)

కామ్రేడ్ పి. సుందరయ్య 26 వ వర్ధంతి

మచిలీపట్నం, జులై 28

ఆంధ్రా సైంటిస్టు కంపెనీ స్థాపకులు శ్రీ అయ్యగారి రామ్మూర్తి వంతున 26 వ వర్ధంతి సభ్యుడి సైంటిఫిక్ అవార్డులు జరిగింది.

తరువాత ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం శ్రీ టి. పి. సుబ్రహ్మణ్యశాస్త్రి అధ్యక్షతన ఆడిటోరియంలో జరిగింది.

రేపు విడుదల!

ఈదిగువ కేంద్రములలో ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	....	జైహింద్ టాకీస్
విజయవాడ	....	రామా టాకీస్
విశాఖపట్టణం	....	పూర్ణా థియేటర్
విశాఖపట్టణం	....	జ్యోతి
ఏలూరు	....	వెంకటేశ్వర టాకీస్
ఏలూరు	....	వెంకట్రామా టాకీస్
గుంటూరు	....	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	....	థియేటర్ పద్మప్రియ (A. C)
రాజమండ్రి	....	శ్రీ వెంకట నాగదేవి
నెల్లూరు	....	వినాయక్
మచిలీపట్నం	....	దుర్గామహల్
ఒంగోలు	....	రామకృష్ణ డీలక్స్
భీమవరం	....	వెంకట్రామా టాకీస్
తిరుపతి	....	పళని పిక్చర్ ప్యాలెస్
కర్నూలు	....	విక్టరీ
అనంతపూర్	....	గౌరీ సినీ కాంప్లెక్స్
హైదరాబాదు	....	సంగం (A.C)
హైదరాబాదు	....	లత (A.C)
సికింద్రాబాదు	....	పారడైజ్ (A.C)
వరంగల్	....	సరోజ్





మార్కెట్ ధరలు

విజయవాడ, జులై 28

విజయవాడ అసిస్టంట్ మార్కెటింగ్ డైరెక్టర్ నేడు అందజేసిన 27—7—77 నాటి లోకు ధరలు (క్వింటాల్‌కు వంచి ఖర్చులు, పన్నులు మినహా)

ధాన్యం

	మహారి	అక్కుబిల్
విజయవాడ	113 00	90 00

బియ్యం

విజయవాడ	188 00	158.00

అపరాలు

	కందులు	మినుములు
విజయవాడ	270.00	285 00
రాజమండ్రి	250.00	290 00
గుంటూరు	265.00	290.00

	పెసలు	శనగలు
విజయవాడ	215.00	198.00
రాజమండ్రి	235 00	—
గుంటూరు	240 00	180.00

వేరుశెనగ

	నవ్వు	నూని
విజయవాడ	—	1000.00
నంద్యాల	400 00	980.00

మిర్చి

	1వ రకం	2వ రకం
గుంటూరు	700.00	600.00

బెల్లం

	1వ రకం	2 వ రకం
అనకాపల్లి	200 00	160.00
కాదేవల్లి గూడెం	185.00	175.00

ధనియాలు

విజయవాడ	660.00

పసుపు

	కొమ్ములు	దుంపలు
దుగ్గిరాల	675.00	580.00
కడప	588 00	525 00

కొబ్బరికాయలు

(1000)	కొత్తవి	పాతవి
విజయవాడ	750.00	850.00
పాలకొల్లు	650.00	755.00

బంగారం-వెండి

	కిలో వెండి	పవదు బంగారం
విజయవాడ	1250.00	608.00

రేడియో

శనివారం - జులై 30
శ 1899 శ్రావణ 8

హైదరాబాద్—ఎ

ప్రసారము I

6.00 వందేమాతరం; 6.55 గుంటూరు జిల్లా సమాచార లేఖ; 7.15 సంగీత సుధ; 7.45 చిత్రసీమ; 8.30 ద్వారం వెంకటస్వామి నాయుడు. వయొలిన్; 9.00 ప్రసార సమాప్తి.

ప్రసారము II

11.45 చిత్రసీమ; 12.00 పర్ పైమరీ స్కూల్ టీచర్సు; 1.00 చిత్రసీమ; 2.10 లలిత సంగీతం - బి. పావ; 2.30 బాలానందం; 3.00 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5 30 సెకండరీ పాఠశాల పాఠ్యాంశాలు; 8 00 చిత్తగించవలెను; 8.15 పదాలు; 8 45 సంగీత రూపకంనుండి పాటలు; 9 30 జాతీయ సంగీత కార్యక్రమం; 1.10 ప్రసార సమాప్తి.

విజయవాడ

ప్రసారము I

5.55 వందేమాతరం; 6.55 జిల్లా సమాచార లేఖ; 7.15 లలిత సంగీతం; 7 30 హిందీ పాఠం; 7.45 రంగస్థలి - ఎం. తనకటంగేశ్వరరావు; 9.30 ప్రసార సమాప్తి.

ప్రసారము II

12.00 పర్ పైమరీ స్కూల్ టీచర్సు 1.10 లలిత సంగీతం; 2 10 లలిత సంగీతం; 2 30 ప్రసార సమాప్తి.

ప్రసారము III

5.30 సెకండరీ పాఠశాల పాఠ్యాంశాలు; 8 00 యువవాణి 9 30 జాతీయ సంగీత కార్యక్రమం; 11.00 ప్రసార సమాప్తి.

★ వైజాగ్, శ్రీకాకుళంజిల్లాలు: మెసర్స్ సహకార ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్, నెం 2, లోతుఖాన్ స్ట్రీట్, మద్రాసు ★ తూర్పు గోదావరిజిల్లా: మెసర్స్ జయశ్రీ లక్ష్మీపిక్చర్స్ విజయవాడ ★ పశ్చిమగోదావరి, కృష్ణాజిల్లాలు మెసర్స్ విజయలక్ష్మి పిక్చర్స్, విజయవాడ. ★ గుంటూరు, ప్రకాశంజిల్లాలు: మెసర్స్ శ్రీకాంత్ & శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్, 15 శారదాంబాళ్ స్ట్రీట్, మద్రాసు-17. ★ నెల్లూరుజిల్లా మెసర్స్ సహకార ఫిలిం ఎంటర్‌ప్రైజెస్, 42, వైట్స్‌రోడ్, మద్రాసు-14. ★ సీడెడ్: మెసర్స్ పిక్చర్ కంబైన్స్, 1/155 మౌంట్‌రోడ్, మద్రాసు-2. ★ నైజాం: మెసర్స్ బాబుపిక్చర్స్, సికింద్రాబాదు. నెగిటివ్ రైట్స్ శ్రీకాంత్ పిక్చర్స్ విజయవాడ.

పురజనుల కోరికపై విజయవాడ వెంకటేశ్వర (ఎ.సి.)లో రెండవవారం కూడా ప్రదర్శించబడును.
విజయవాడ — వినోదాలో ఆదివారం (31-7-77) 5 ఆటలు కలవు.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి లిమిటెడ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: పి. రాఘవాచారి, ముద్రణ: విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ - 520004, R. No. 3118/57.